18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 24 మార్చి 2025 | పేజీలు 13

# కీచకుడిని విధుల్లోకి తీసుకునేందుకు చర్యలు

**గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం**

**నామమాత్రపు ఎంక్వైరీ**

**కనీసం చర్యలు లేకుండా వ్యవహారం**

**వ్యవహారంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఓ అధికారిని**

**మహిళా దినోత్సవంలో మహిళకు అండగా ఉంటామని ప్రగల్బాలు**

**భారీ ఎత్తున ముడుపులు అందాయని తీవ్రమైన విమర్శలు**




అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

ఈ నెలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించుకొని మహిళకు అన్ని విధాలుగా అండగా తామే ఉంటామని ప్రగల్బాల మాటలతో అమాయకులైన మహిళలను మోసం చేయడమే వారి నైజంగా మార్చుకున్నారు. గత రెండు నెలల క్రితం జరిగిన తంతుకు సంబంధించి గుట్టు చప్పుడు కాకుండా ఉన్నతాధికారిని సంబంధిత కీచకుడిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి మార్చి చేతులు దులుపుకున్న వైనం మరువకముందే నేటి దినపత్రిక సూర్య ప్రచురించిన

మిగతా 2లో

# వైద్యో నారాయణో హారి



**10వ తరగతి కూడా చదవని వారు, ఏడాది, రెండేళ్లు మెడికల్ షాపుల్లో పనిచేసిన వారు, లేదంటే ఇంజక్షన్ వేయడం నేర్చుకుని , డాక్టర్ బోర్డులు పెట్టుకుని వైద్యం చేయడం, నాలుగు చేతులతో సంపాదించడం వృత్తిగా పెట్టుకున్నారు. అధికారులు కూడా ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో వారి వైద్య సేవలకు మరింత భరోసా కల్పించిన వారవుతున్నారు.**

**రాయదుర్గం, మేజర్ న్యూస్**

**రాయదుర్గం నియోజకవర్గంలో ఆర్ఎంపీల తీరు వైద్యోనారాయణో " హారి"... అనే చందంగా ఉంది. జలుబో... దగ్గో అని శంకర్ దాదాల వద్దకు వెళితే మూడు ఇంజక్షన్లు, 6 మాత్రలు అనే తీరులో వైద్యం చేస్తారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 250కి పైగా ఆర్ ఎంపీ క్లినిక్ లు, అందులోనే అనుమతులు లేని మెడికల్ షాపులు ఉన్నాయంటే మెడికల్ మాఫియా విచ్చలవిడితనం అవగతం అవుతోంది.**

**ఆర్ఎంపీల వైద్యం తీరుపై ప్రజాగ్రహం**

**నియోజకవర్గంలో 250కి పైగా శంకర్‌దాదాల క్లినిక్‌లు**

**తనిఖీలు చేయని వైద్య శాఖ అధికారులు**



ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపీలు శంకర్ దాదా ఎంబీబీఎస్ ల్లా బిల్డప్పులు ఇనూ వచ్చీరాని వైద్యం చేస్తూ, పేదల ప్రాణాలు బలిగొంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకంటే ఆర్ఎంపీలనే పేద ప్రజలు నమ్ముతుండడం తో అదే అదునుగా ఆర్ఎంపీలు కూడా ఇష్టారాజ్యంగా మాత్రలు ఇవ్వడం, సెలైన్ ఎక్కించడం, యాంటిబయాటిక్, స్టీరాయిడ్ లు అధిక మోతాదులో ఇచ్చి ప్రాణాలు బలిగొంటున్నారు. అందుకు రాయదుర్గం నియోజకవర్గం అడ్డాగా నిలిచింది. ఒకవేళ ప్రాణాలు పోతే ఒక వైపు యూనియన్ నాయకులు, మరోవైపు రాజకీయ పార్టీల నాయకులు రంగప్రవేశం చేస్తారు. ప్రాణాలకు విలువ కట్టి చేతులు దులుపుకుంటారు. అయితే పేదవాడి ప్రాణాల ఖరీదుపై అత్యంత నీచంగా అలోచించడం, మానవత్వం తో ఆలోచించకుండా అత్యల్పంగా రెండు నుండి రూ.5 లక్షల లోపు ప్రాణాల విలువ కడుతున్నారు. ఆ డబ్బు ఇచ్చి చేతులు దులుపుకోవడంతో ఆ కుటుంబాలు బజారున పడుతున్నాయి. కనీసం ఆ కుటుంబం బతకడానికి సరిపడా న్యాయం చేసి, ఆర్ఎంపీ వైద్యులు మరోసారి తప్పులు చేయడానికి భయపడేలా కేసులు నమోదు చేయించి, ఎక్కువ మొత్తంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయించి న్యాయం చేయడం లేదు.

**ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యానికి పరిమితం కావడం లేదు**

మిగతా 3లో



# రైతన్నకు కన్నీరు మిగిల్చిన ప్రకృతి..!

## అకాల వర్షానికి తీవ్ర పంట నష్టం

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** వ్యవసాయాన్ని నమ్ముకొని కష్టం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతన్నకు ప్రకృతి కన్నీరు మిగిల్చింది. యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, పుట్లూరు, ఎల్లనూరు మండలాలలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వందల ఎకరాల్లో అరటి, మొక్కజొన్న, బొప్పాయి, దానిమ్మ మరికొన్ని పంటలు నేలకొరిగి అపార నష్టం మిగిల్చింది. మరో కొద్ది రోజుల్లో పంట చేతికొచ్చే సమయానికి తీవ్రపంటనష్టం ఎదురవడంతో రైతన్నలు సంక్షోభంలో మునిగిపో యారు. అప్పులు చేసి లక్షల్లో పెట్టుబడితో సాగు చేస్తే పంట దిగుబడి ఇలాంటి పరిస్థితి ఎదురవు తుందని అనుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అండగా నిలవాలని రైతన్నలు కోరారు.

# ఛార్జ్ షీట్ పేరుతో.. గుట్టుగా దోపిడీ!

## చక్రం తిప్పుతున్న వకీల్ సాబ్




**అనధికారిక భవంతుల నుండి రూ.కోట్లలో లావాదేవీలు**

- పలు భవంతుల్లో 14% శాతం పన్నుకు నిలువునా పాతర ఏసీబీ, విజిలెన్స్ కు వీడని నెలసరి మామూళ్ల ఆరోపణలు
- రాజకీయ పార్టీలకు కామధేనువుగా మారుతున్న అనంత ప్లానింగ్
- ప్రభుత్వానికి రూ. కోట్ల లో నష్టం పూడ్చేదెవ్వరు?

అనంతపురం, మేజర్ న్యూస్:

తిక్కోడి పెళ్లిలో తిన్నోడు బుద్ధిమంతుడు అన్నట్లుగా అనంతపురం నగరపాలక సంస్థ ప్లానింగ్ లో గుట్టుగా దోపిడీ పర్వం సాగుతోంది. ప్రతి అనుమతులకు ఒక రేట్ ఫిక్స్ చేసి మరి అక్రమ వసూళ్లు సాగిస్తున్నారు. ప్రధానంగా అనంతపురం నగరపాలక టౌన్ ప్లానింగ్ లో ఒకలా అనుమతులు తీసుకొని మరోలా నిర్మాణాలు, రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు, రోడ్లను ఆక్రమించి ఫుల్

**ఛార్జ్ షీట్ పేరుతో గుట్టుగా దోపిడీ**

అనధికారిక భవంతుల నుండి ఎంత గుంజాలో అంతా గుంజిన తర్వాత కూడా చివర్లో ఆ కిక్కే వేరప్ప అన్నట్లుగా కోర్టు బూచి చూపి కొత్తరకం వసూళ్ల పర్వం సాగిస్తున్నట్లు తెలిసింది. గతంలో వేసిన 250 ఛార్జ్ షీట్స్ దేవుడికే ఎరక, ఏ ఒక్క భవంతి నుండి కూడా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చిన దాఖలాలు కనుచూపుమేరలో కూడా కనిపించలేదు. ఈ ఛార్జ్ షీట్ బూచి పేరుతో జరుగుతున్న దోపిడీ రూ.కోట్లల్లో నే అని తెలిసింది.



## మురడి ఆంజనేయ స్వామి రథోత్సవ ఆహ్వాన గోడపత్రికలను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ కాలవ

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మం డలంలోని మురడి ఆంజనేయ స్వామి రథోత్సవ ఆహ్వాన గోడ పత్రికలను ఆదివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, గ్రామస్తులతో కలిసి ఆహ్వాన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురిడీలో 31వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు భాగంగా ఏప్రిల్ ఒకటో తేదీ న ఆంజనేయ స్వామి రథోత్సవం ఉంటుందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గోడపత్రికల ఆవిష్కరించి భక్తాదులకు తెలియజేస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, దేవాదాయ శాఖ ఈవో నరసిం హారెడ్డి, టీడీపీ నాయకులు వెంకట్ రెడ్డి, చన్నవీర, తమ్మేపల్లి జయరాం, గోపాల్, ఆలయ అర్చకులు పవన్, రామాంజనేయులు, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగిలి కూలీ మృతి


బెస్త రామాంజనేయులు (ఫైల్ ఫోటో)

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని బూదగవి గ్రామానికి చెందిన కూలి రామాంజనేయులు (39) వడదెబ్బ సోకి మృతి చెందిన ఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. బంధువులు, స్థానికుల సమాచారం మేరకు వివరాలు. బూదగవి గ్రామానికి చెందిన బెస్త రామాంజనేయులు ప్రతిరోజు ఉరవకొండ పట్టణంలోని కూరగాయల బండిలో కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇదే క్రమంలో నిన్నటి రోజు ఆదివారం కూరగాయల మండిలో తన పనులు ముగించుకొని మధ్యాహ్నానికి గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోని మసీదు కట్ట వద్ద కునుకు తీసుకునేందుకు ఉపక్రమించగా ఉన్నఫలంగా చెమటలు పట్టి అస్వస్థత కు గురయ్యారు. గమనించిన స్థానికులు బంధువులకు సమాచారం ఇవ్వడంతో వారు కూలి రామాంజనేయులు ను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేసేందుకు ప్రయత్నించగా అప్పటికే కూలి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు బెస్త రామాంజనేయులుకు భార్య బెస్త్ లక్ష్మి, కూతురు మానస, కొడుకు మోహన్ ఉన్నారు. భర్త బెస్త రామాంజనేయులు మృతి చెందడంతో భార్య లక్ష్మి , బంధువులు బోరున ఏడ్చారు. స్థానికుల సహాయంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లారు.

## బెలుగుప్ప మండలంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి

- భగత్ సింగ్ జయంతి, వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి - భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాము - ఏఐఎస్ఎఫ్ నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువ కిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో బెలుగుప్ప మండలంలోని శ్రీనివాస విద్యానికేతన్ స్కూల్ నందు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు. అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు. నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు, మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సాగర్, కిరణ్, చిరంజీవి, అశోక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# కీచకుడిని విధుల్లోకి తీసుకునేందుకు చర్యలు

▸▸ మొదటి పేజీ తరువాయి













కథనాలతో సంబంధిత కీచకుడిపై తూతూ మంత్రంగా ఓ విచారణ కమిటీని వేశారు. సాధారణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విచారణ కమిటీ ఓ బూటకమైన నాటకం. ఇందులో ఎవరిపై చర్యలు ఉండవు ఎలాంటి నిర్ణయాలు తీసుకోరు మేమంతా ఒక్కటే అంటూ మసి పూసి మారేడు కాయ చేయడంలో వారు సిద్ధహస్తులు. ఇలాంటి వ్యవహారాన్ని ఆ కీచకుడి పర్వం పై వ్యవహరించారు. గత నెలలో తూతూ మంత్రంగా ఓ కమిటీని వేసి ఆ కమిటీ ఏ నిర్ణయం తీసుకుందో కనీసం సమాచారం కూడా అందించకుండా దౌర్భాగ్యంగా వ్యవహరించిన ఉన్నతాధికారుల వ్యవహారం తీవ్ర దుమారం లేపుతోంది. ఇందులో పెద్ద ఎత్తున సంబంధిత అధికారులకు ముడుపులు అందడంతో వారు ఇష్టానుసారంగా మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టేందుకు కుట్ర పన్నారని తెలుస్తోంది.

**మళ్లీ విధుల్లో తీసుకునేందుకు దుప్పటి పంచాయతీ**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఓ ఎం ఎం ఓ టెక్నీషియన్ తో అత్యంత దౌర్భాగ్యంగా వ్యవహరించిన తీరు తీవ్ర దుమారం లేపుతోంది. అయితే ఈ వ్యవహారంలో విచారణ ఏమైందో తెలియకుండా కనీసం ఆ సమాచారాన్ని కూడా అందించకుండా తిరిగి ఆ కీచకుడుని విధులలో తీసుకునేందుకు ఓ ఉన్నతాధికారిని కీలకంగా వ్యవహరించి అతనికి మళ్లీ విధులలో చేర్చేందుకు సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కనీసం ఎంక్వైరీ ఏమి చేశారు ఎలాంటి నిర్ణయం తీసుకున్నారు అనే కనీస సమాచారం కూడా లేకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించి పెద్ద ఎత్తున ముడుపులు అందడంతో వారు ఈ వ్యవహారానికి తెర లేపారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అతనిని మళ్లీ విధులలోకి తీసుకునే దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టారు.

**ఆసుపత్రిలో జరిగిన తీరుపై ఎందుకు ఫిర్యాదు చేయలేదు?**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మహిళ పై ఎలాంటి ఆపద వచ్చిన అన్ని రకాలుగా తాను అండగా ఉంటానని తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ ప్రజలని మభ్యపెడుతూ వ్యవహరిస్తున్న తీరుకు ఈ సంఘటనే నిదర్శనం. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఓ మహిళా కమిటీ కూడా అందుబాటులో ఉంది. కానీ ఆ కమిటీ ఏ నివేదిక ఇచ్చింది. ఒకవేళ లైంగిక దాడి జరిగి ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయకుండా తప్పుడు వ్యవహారాన్ని నడిపిన ఆ ఉన్నతాధికారి ఎవరు అనేది ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తున్నారు. కేవలం తమ స్వార్థ ప్రయోజనాలతో ఆసుపత్రిని భ్రష్టు పట్టించడమే కాకుండా జరిగిన తంతులో భాగస్వామిగా మారి ఇక్కడ విధులు నిర్వహించే అతనిని గుట్టు చప్పుడు కాకుండా సూపర్ స్పెషాలిటీకి మార్చడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదే తీరుతో అతనిని రక్షించే పనిలో ఈ వ్యవహారాన్ని మొత్తం చక్క పెట్టారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి.

**సస్పెన్షన్ చేశామని ఇప్పుడు మళ్లీ విధుల్లోకి..**

సస్పెండ్ చేసి పూర్వాపరాలు పరిశీలించకుండా అసలు ఈ విషయంలో ఏమి జరిగిందో తెలియనివ్వకుండా ఎందుకు సస్పెండ్ చేశారు తిరిగి మళ్లీ విధిలలో ఎందుకు తీసుకుంటున్నారు అనే ప్రశ్నలకు సమాధానం కూడా చెప్పలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో అధికార యంత్రాంగం ఉంది. వీటికి వత్తాసు పలుకుతూ కొందరు వారు చెప్పినదే దప్పు కొడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. సస్పెండ్ చేసినప్పుడు అతను చేసినది తప్పు లేదా అనేది ఎందుకు నిరూపించ లేకపోయారనేది అర్థం కాని ప్రశ్న. ఈ వ్యవహారంలో మరిన్ని కథనాలను ప్రచురిద్దాం.

## స్మార్ట్‌గా స్మార్ట్ కరెంటు మీటర్లు బిగింపు

**పేద ప్రజలకు తప్పని కరెంటు కష్టాలు**

**ఫోన్‌లాగా నెల నెల రీఛార్జ్ చేయాల్సిందేనా**

**సిమ్ లో రీఛార్జ్ అయిపోతే ఏ అర్ధరాత్రి కరెంటు కట్టేనా**

**ప్రతి కుటుంబానికి స్మార్ట్ ఫోన్ ఉండాల్సిందేనా..**

**మీటర్ ఫ్రీ అంటూ బిగిస్తూ వ్యతిరేకత రాకుండా పన్నాగమేనా**

**పేద ప్రజలకు నష్టమే అంటున్న మేధావులు**

**ఈ స్మార్ట్ మీటర్ల పై ఏ అధికారితోను సమాచారం లేదు**

**ఆదానీ నీ అందలం ఎక్కించడానికేనా**




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** స్మార్ట్ మీటర్ల పేరుతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను మరోసారి ఇబ్బంది పెట్టేందుకు స్మార్ట్ మీటర్ల ముసుగులో స్మార్ట్ గా దగా చేయడానికి సిద్ధమయ్యాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. ప్రభుత్వాలు ముందుగా కేటగిరి టు అంటే షాపులకు బిగించారు తర్వాత ప్రతి ఇంటికి ఈ స్మార్ట్ కరెంటు మీటర్లను బిగిస్తున్నారు. ఈ మీటర్ల పై ప్రజల్లో వ్యతిరేకత ని దీనిని బయటకి రాకుండా స్మార్ట్ మీటర్లు ఉచితం పేరుతో బిగిస్తున్నారు. కానీ ఈ స్మార్ట్ కరెంటు మీటర్ల వలన ఎవరికి ఉపయోగం ఎవరికి నష్టం అనే దానిపైనే ఆధారపడి ఉంది మన రాష్ట్రంలో మన జిల్లాలో పూర్తిగా రైతాంగం పై ఆధారపడిన జీవనం సాగిస్తున్నరు అక్షరాస్యత చాలా తక్కువే. ముసలి ముతక ఉన్న ఇంటికైనా సరే స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా ఉండాల్సిందే సెల్ ఫోన్ కి సిమ్ముకి ఎలా రీఛార్జ్ చేసుకుంటున్నామో అలాగే స్మార్ట్ మీటర్లు కూడా రీఛార్జ్ చేసుకోవాలని ప్రజల్లో నానా అనుమానాలు ఉన్నాయి. ఏ అర్ధరాత్రి సీమ్ లో డబ్బులు లేకపోవడంతో అర్ధరాత్రి కరెంటు కట్ అవుతుంది. దీనివలన పేద ప్రజలకు ఉపయోగమా లేక కరెంటు డిపార్ట్మెంట్ కి ఉపయోగమా లేక అదానీ గ్రూపుకు ఉపయోగమని ప్రజలు బహిరంగగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కనేకల్ మండల కేంద్రంలో దాదాపుగా వ్యాపార షాపులకు ఈ కరెంటు స్మార్ట్ మీటర్లను బిగించారు. నివాస ఇంటికి కూడా ఈ స్మార్ట్ మీటర్లు బిగించడం ప్రారంభించారు. దీనిపై స్థానిక విద్యుత్తు అధికారులను ఏమైనా అడిగినా సమాచారం లేదు. కేంద్ర ప్రభుత్వాలు ఆధీనముతోనే ఆదాని గ్రూపు వారు ఈ స్మార్ట్ మీట్లను బిగిస్తున్నారు అని తెలియజేస్తున్నారు. బాగా చదువుకున్న వారు అయితేనేమో స్మార్ట్ మీటర్లతో స్మార్ట్ ఫోన్ తో సజావుగా సాగిపోతూనే ఉంటుంది. కానీ పూర్తి చదువు లేని వాళ్ళు పేద చిన్నాచితక కొట్టంలో నివాసముంటున్న స్మార్ట్ ఫోన్ లేని వయోవృద్ధులు పరిస్థితి ఏమిటో అగమ్య గోచరంగా కనిపిస్తుంది. గతంలో స్మార్ట్ మీటర్లు వద్దంటూ ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ర్యాలీలు ధర్నాలు చేశారు కానీ ఫలితం కనిపించలేదు.




**సిపిఐ మండల కన్వీనర్ గౌస్ పీర్ :** 150 కోట్ల పేద ప్రజలపై కొత్త విద్యుత్తు స్మార్ట్ మీటర్లు తెరపైకి తెచ్చి ఆదాని అంబానీ కి కట్టబెట్టడానికి శ్రీకారం చుట్టారు అన్నారు పాత మీటర్లలో ఎంత వాడితే అంతే బిల్లు వచ్చేది నీ స్మార్ట్ మీటర్ల వలన ముందుగానే సిమ్ములో రీఛార్జ్ చేసుకోవాలి ఎంత కట్ అయినా నోరు మూసుకొని ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు.



**వైసీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్లు పేద ప్రజలకు ఒక శాపం గా మారుతుంది అమెరికా ఇతర అభివృద్ధి దేశాల్లో అయితే ఈ విధానం సరిపోతుంది కానీ అక్షరాస్యత తక్కువగా ఉన్న భారతదేశంలో ఇలాంటి వి పనికిరావు అన్నారు. కూటమి ప్రభుత్వము లో ఈ స్మార్ట్ మీటర్లు వేగమతమయ్యాయి. స్మార్ట్ మీటర్ల వలన సామాన్య ప్రజలకు భారమే.

## ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ పై అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి ఎండలు మండుతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధి కూలీలు వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఎన్ఎం సలీమా బేగం అన్నారు. మండలంలోని రాయంపల్లి గ్రామ పొలాల్లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు ఏఎన్ఎం సలీమా బేగం పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్ తో కలిసి ఆదివారం వడదెబ్బపై అవగాహన కల్పించారు. వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధి కూలీలు ఉదయం పదకొండు గంటలలోపు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. తలనొప్పి, తల తిరగడం, నీరసం, జ్వరం, నాలుక ఎండిపోవడం, స్పృహ కోల్పోవడం లాంటివి వడదెబ్బ లక్షణాలుగా గుర్తు చేశారు. ఎక్కువసేపు ఎండలో పనిచేయడం వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, వడదెబ్బ లక్షణాలు కనబడితే బాధితులను నీడ పాటుకు చేర్చి, గాలి తగిలే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఉపాధి కూలీలు ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తదుపరి వడదెబ్బ సంబంధించి కరపత్రాలను పంపిణీ చేసి, ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# వైద్యో నారాయణో "హరీ"

▸▸ మొదటి పేజీ తరువాయి

**ఆర్ఎంపీల వైద్యానికి మూడు నెలల్లో మూడు ప్రాణాలు హరీ :** గత మూడు నెలల నుండి ఆర్ఎంపీల వైద్యం వికటించి నియోజకవర్గంలో మూడు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. జనవరి 3వ తేదిన బ్రహ్మ సముద్రం మండలం రాయలప్పదొడ్డి తండాకు చెందిన జ్యోతిబాయి (31) అనే మహిళ, ఫిబ్రవరి 28వ తేదీన రాయదుర్గం పట్టణంలోని గ్యాస్ గోడౌన్ ఏరియాకు చెందిన పూజారి విజయ్ కుమార్ (28), మార్చి 21న గుమ్మగట్ట మండలం గలగల గ్రామానికి చెందిన వన్నూరుస్వామి, లక్ష్మీ దంపతుల మూడో కుమార్తె చిన్నారి అనుశ్రీ(3) ఆర్ఎంపీల యమపాశానికి మృత్యువు ఒడిలోకి చేరారు. ఈ సంఘటనలు వాస్తవాలైనా, కుటుంబసభ్యుల ప్రాణాలు పోగొట్టుకుని దుఖసాగరంలో మునిగిన బాధిత కుటుంబానికి ఏదో న్యాయం చేస్తాం అంటూ అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు రంగంలోకి దిగడం, బాధిత కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయకుండా, లేని పోని భయాలతో పాటు ఆశలు కల్పించి ప్రాణం ఖరీదు రూ.3 లక్షలుగా ఫిక్స్ చేస్తారు. అధికారులకు అదనంగా మరో రెండు లక్షలు ఇప్పించి న్యాయం చేసిన వాళ్లలా ఆర్ఎంపీలను వెనకేసుకురావడంతో ఆర్ఎంపీలు మరింత రెచ్చిపోతున్నారు. దీంతో వారిలో అధికారులన్నా, పేద ప్రజల ప్రాణాలన్నా భయమే లేకుండా పోయింది. సులభంగా ప్రాణాలు తీసి రెండు మూడు రోజులు క్లినిక్ లు మూతవేసి, ఆ వెంటనే క్లినిక్ లు ఓపెన్ చేసి వైద్యం చేయడం రివాజుగా మారింది. ఆర్ఎంపీల తీరుపై ప్రజా సంఘాలు కూడా నిరసన వ్యక్తం చేసినా ప్రయోజనం శూన్యమే గాని అధికారుల్లో మాత్రం చలనమే లేదు.





## ప్రాణం ఖరీదు రూ. 3 లక్షలు

ఆర్ఎంపీల వద్దకు ఎక్కువగా పల్లెటూళ్లకు చెందిన పేద ప్రజలే వస్తుంటారు. వైద్యం చేసే ఆర్ఎంపీలు కాదు కాదు శంకర్ దాదాలు వామ్మో ఆ బిల్డప్పులు మరీనూ.... మెడలో స్టెత్ పెట్టుకుని వైద్య పరీక్షలు... చేయడం, ఇష్టారీతిన యాంటిబయాటిక్, స్టెరాయిడ్లు ఇవ్వడం ఎంబీబీఎస్ డాక్టర్ల కంటే మేమే బాగా చూస్తాం అనే విధంగా ఓవర్ యాక్షన్ చేస్తారు. వైద్యం వికటించి ఎవరైనా మృతి చెందితే ఇష్టారాజ్యంగా డబ్బుతో విలువ కట్టి ఆ కుటుంబాలను బజారున పడేయడం అనవాయితీగా మారింది.

## అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే ఇష్టారాజ్యం : చిందుమూరు నాగరాజు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, రాయదుర్గం

వచ్చీరాని వైద్యంతో ఇష్టానుసారంగా యాంటీబయాటిక్, స్టెరాయిడ్ లు ఇచ్చి వైద్యం చేస్తూ పేద ప్రజల ప్రాణాలను బలిగొంటున్న ఆర్ఎంపీ ల పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా, ప్రాణాలకు విలువకట్టి చేతులు దులుపుకుంటూ పోతే వారి ఆగడాలు పెచ్చరిల్లుతాయి. ఆర్ఎంపీల క్లినిక్ లపై తరచూ తనిఖీలు చేయడం, కేసులు నమోదు చేయడం ద్వారా పేద ప్రజల ప్రాణాలను కాపాడాలి. నియోజకవర్గంలో మూడు నెలల్లో ముగ్గురు ప్రాణాలను ఆర్ఎంపీలు బలిగొన్నారు. అందులో ఓ బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు, మరో రెండు కుటుంబాలకు రూ.3 లక్షలు ప్రాణాలకు ఖరీదు కట్టి, యధావిధిగా క్లినిక్ లు నడువుతున్నా పట్టించుకునే వారు లేరు. గత ఫిబ్రవరి 28న పట్టణం లో ఆర్ఎంపీ వైద్యులు చెన్నవీరప్ప చేసిన వైద్యం వికటించి పూజారి విజయ్ కుమార్ (28) మృతి చెందారు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిన అధికార పార్టీ నాయకులు కేవలం పేదోడి ప్రాణానికి రూ.3 లక్షలు విలువ కట్టి, ఆ కుటుంబానికి అన్యాయం చేశారు. అందుకే నేను ఆర్ఎంపీ వైద్యులు చెన్నవీరప్పపై కోర్టులో కేసు వేశాను. బాధిత కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం చేసే వరకు పోరాడుతాను.

## అధికారుల నిర్లక్ష్యంతోనే చిన్నారి మృతి..

**- గౌని ప్రతాప్ రెడ్డి, న్యాయవాది, బీసీవై పార్టీ నాయకులు**

బళ్లారి రోడ్డులోని మూసా క్లినిక్ లో అనుశ్రీ అనే చిన్నారి మృతికి వైద్య శాఖాధికారులే కారణం. అంతకు మునుపు ఫిబ్రవరి 28న అదే బళ్లారి రోడ్డులోని చెన్నవీరప్ప అనే ఆర్ఎంపీ క్లినిక్ లో వైద్యం చేయించుకోవడం, వైద్యం వికటించి విజయకుమార్ అనే వ్యక్తి మృతి చెందడం జరిగింది. ఆ సమయంలో డీఎంహెచ్ ఓ రాయదుర్గానికి వచ్చినా ఆ క్లినిక్ వైపు కన్నెత్తి చూడలేదు. ఆ రోజే పట్టణంలో విచ్చలవిడిగా వెలిసిన ఆర్ఎంపీ క్లినిక్ లను తనిఖీలు చేసి ఉంటే క్లినిక్ లలో ఎలాంటి వైద్యం చేస్తున్నారో డీఎంహెచ్ కు అర్థం అయ్యేది. అలా కాకుండా ఒక చోటకు చేర్చి తూతూ మంత్రంగా నాలుగు మాటలు చెప్పి, మీరంతా ఓఆర్ఎస్ ఇస్తున్నందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను అని చెప్పడం దేనికి సంకేతమో అర్థం కాలేదు. కనీసం అడపా దడపా స్థానిక అధికారులతోనైనా తనిఖీలు చేయించడం లేదు. డీఎంహెచ్ నిర్లక్ష్యం కారణంగా ఆర్ఎంపీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పేదప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అందుకే నేనే చిన్నారిని బలితీసుకున్న మూసా క్లినిక్ పై ఈనెల 21వ తేదీన పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాను. పోలీసులు ఎస్ఆర్ నెం: 56-2025 కేసు కూడా నమోదు చేశారు. సెక్షన్ 194 బీఎన్ఎస్ఎస్ కింద పోలీసులు కేసు ఫైల్ చేశారు. ఆర్ఎంపీ లు చేసిన నిర్లక్ష్య వైద్యం తోనే చిన్నారి మృతి చెందింది. దీన్ని పూర్తి స్థాయిలో విచారణ జరిపి, చిన్నారి మృతికి కారకులైన వారికి శిక్ష పడాలని కోరుతున్నాం.

# ఛార్జ్ షీట్ పేరుతో.. గుట్టుగా దోపిడీ!

▸▸ మొదటి పేజీ తరువాయి

డివియేషన్లు ఒక ఎత్తు అయితే 14% పన్నుకే పంగనామం పెట్టి గుట్టుగా జరుగుతున్న దోపిడీకి హద్దు అదుపు లేకుండా పోతుంది. అనంతనగరంలో నూటికి 60 శాతంపైగా భవంతులకు 14 శాతం చెల్లించాల్సిన పన్నును పక్కదారి పట్టిస్తూ పలువురు సొంత ఖజానా నింపుకుంటున్నారు. ఇదే విషయంపై మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సూర్య పలు కథనాలు కూడా ప్రచురించింది.

## కూటమి ప్రభుత్వంలో వైసీపీ న్యాయవాది హవా?

ప్రభుత్వం మారింది. వైసీపీ ప్రభుత్వం ఓడిపోయి కూటమి ప్రభుత్వం పాగా వేసింది. అయితే స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధుల అవగాహన లోపం ప్రభుత్వానికి శాపమై భారీ నష్టాన్ని చేకూరుస్తుందన్నది కొందరికి మాత్రమే తెలుసు. అందులో ఇది ఒకటని కొందరు రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. ముఖ్య ప్రజా ప్రతినిధి అవగాహన లోపం ఆ వైసీపీ న్యాయవాదికి బాగా కలిసి వస్తుందని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. అవకాశమే హద్దుగా అక్రమ సంపాదనే లక్ష్యంగా కోర్టు బూచి చూపి చార్జ్ సీట్ పేరుతో అనంతనగరంలోని పలు అనధికారిక భవంతుల వద్ద కొత్తరకం వసూళ్ల పర్వం సాగిస్తున్నారని తెలిసింది. ఈ రకమైన వసూళ్లు కూడా రూ. కోట్లలోనే ఉండడం విశేషం. ఇంత పెద్ద దందా జరుగుతున్న, ప్రభుత్వానికి నష్టం జరుగుతుందని తెలిసినా కట్టడి చేయాల్సిన అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్ అధికారులు ఆ దిశగా అడుగులు వేయకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఈ విషయంపై ప్లానింగ్‌లో ఉన్నతంగా ఉన్నతాధికారులు, కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టి ప్రభుత్వానికి రూ, కోట్ల లో జరుగుతున్న నష్టాన్ని భర్తీ చేసుకోవాలని పలువురు అనంతప్రజానీకం కోరుతున్నారు. అనంతపురం నగరపాలక టౌన్ ప్లానింగ్ పై ఇలాంటి మరో ఆసక్తికరమైన కథనంతో మేజర్ న్యూస్ పాఠకుల ముందుకు వస్తుందని సవినయంగా తెలియజేస్తున్నాము.



# యంపిఎ వార్షికోత్సవ సభను విజయవంతం చేద్దాం

**గుత్తి, మేజర్ న్యూస్ :** ఈ నేల 25వ తేదిన నిర్వహిస్తున్న మెడికల్ ప్రాక్టీనర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ మహసభను విజయవంతం చెద్దామని అర్ యంపి అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు డాక్టర్ నాగేంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏపియంపిఎ 30వార్షికోత్సవం సందర్భంగా ఉమ్మడి అనంతపురంలో ఈ నెల 25వ తేది మంగళవారం మహసభను ఎర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సభకు ప్రతి మండలం, ఆయా గ్రామీణా ప్రాంతాల్లోని వైద్యులందరూ తరలివచ్చి మన వృత్తి గుర్తింపు వృత్తి పరిరక్షణ సమస్యలు ఒక వేదికగా ప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా మన ఐక్యతను రాష్ట్రవ్యాప్తంగా తెలియజేసి అశయాలను సాదించుకుందామన్నారు.

**ఎమ్మెల్యే కు ఆహ్వానం :** మంగళవారం అనంతపురంలో జరగబోయే మెడికల్ ప్రాక్టీనర్స్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవ మహా సభకు గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ను అర్ యం పి అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు డాక్టర్ నాగేంద్ర ఆదివారం అహ్వానించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మహసభ కు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తర రాజగోపురం నిర్మాణానికి భూమి పూజ

**కూడేరుమేజర్ న్యూస్:** కూడేరు మండలం లో నెలకొని ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జోడు లింగాల శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానమునకు దక్షిణం ఉత్తరం రాజగోపురాల నిర్మాణం జరుగుతున్నట్లు బళ్లారి బసవన్న గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం దేవస్థానం వద్ద పనులు జరుగుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ఆదివారం సహాయక స్థపతి సుబ్రహ్మణ్యం, సహాయక ఇంజనీర్ బి.హరిత ఉత్తర రాజగోపురం నిర్మాణం పనుల కోసం మార్కింగ్ వేశారు. మరో నాలుగు మాసాలలో ఉత్తరం దక్షిణం రాజగోపురాల నిర్మాణపు పనులు పూర్తి చేస్తామని సొంత డబ్బులతో రాజగోపురాల నిర్మాణం చేపట్టిన బళ్లారి బసవనగౌడు తెలిపారు. ఈ రెండు రాజగోపురాల నిర్మాణమునకు తనసొంత పొలం బళ్లారి పట్టణంలో ఉండగా ఆ భూమిని విక్రయించి శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం వద్ద తూర్పు, పడమర ఇప్పటికే రాజగోపురాలు ఉండగా ప్రస్తుతం ఉత్తరం, దక్షిణం రాజ గోపురాలు నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ రాజగోపురాలకు అంతులేని ఖర్చు చేస్తున్నట్లు ఆయన వివరించారు. పూర్వపు పెద్దల కాలం నుండి శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానం వద్ద పూజారులుగా తమ కుటుంబ సభ్యులే ఉంటూ వస్తున్నారని, స్వామివార్ల మహిమలు తమ కుటుంబానికి తెలుసని అందుకే తన పొలాన్ని విక్రయించి ఆ డబ్బులతో రాజగోపురాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. శ్రీ సంగమేశ్వర స్వామి దీవెనలు ప్రజల పైన ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీ ఏర్పాటు...

### ఐక్య కార్యక్రమాలతో రామాను మరింత పటిష్టం చేస్తాం...

**దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ డాక్టర్ వీరబోయిని నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు**





అనంతపురం, మార్చి 23 : రాష్ట్రీయ మెడికల్ అసోసియేషన్ బలోపేతానికి ఐక్య కార్యక్రమాలు ఎంతో అవసరమని రామ దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ డాక్టర్ వీరబోయిని నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు అన్నారు. ఆదివారం అనంతపురం మొదటి రోడ్డు గోకుల్ ఆయుర్వేదిక్ మెడికల్ హాస్పిటల్ లో రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి డాక్టర్ శంకర్ మహదేవన్ అధ్యక్షత వహించగా విశిష్ట అతిథులుగా దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ డాక్టర్ వీరబోయిని నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, డాక్టర్ మాలిక్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్య విధానాలైన ఆయుర్వేద, హెూమియోపతి, న్యాచురోపతి, యోగ, యునాని వైద్యుల సమస్యలపై చర్చించారు. రామ అసోసియేషన్ అనంతపురం నగరంలో ఏప్రిల్ 27వ తేదీన క్యాన్సర్ పై నిర్వహించబోతున్న సిఎంఈ కార్యక్రమానికి చేయాల్సిన ఏర్పాట్లు, ప్రజలకు మెరుగైన ఆయుష్ వైద్య సేవలను అందించడం గురించి, ప్రజలకు మరింత అవగాహన పెంచుట గురించి విస్తృతంగా చర్చించారు.

**ఏకగ్రీవంగా నూతన కమిటీ.. జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ శ్రీనివాస్ నాయక్..** రాష్ట్రీయ మెడికల్ అసోసియేషన్ బలోపేతం చేయడంలో భాగంగా అనంతపురం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ కేదార్నాథ్, జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులుగా డాక్టర్ చంద్రమౌళి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎస్ గౌరీ శంకర్, కోశాధికారిగా డాక్టర్ మురళీకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ రఘు భూపాల్ రెడ్డి, డాక్టర్ రియాజ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా డాక్టర్ మల్లికార్జున గౌడ్, డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ షేక్షావలి, డాక్టర్ జీవి నీలేష్, డాక్టర్ మొహమ్మద్ రఫీక్, డాక్టర్ రాజా నరసింగరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ పరిశీలకులుగా రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్లు డాక్టర్ శాంతి ప్రియ, డాక్టర్ వి ఎన్ రజిత యాదవ్ వ్యవహరించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సత్య సాయి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై అనురాధ, జిల్లా కార్యదర్శి తేజేశ్వర్ గౌడ్ హాజరయ్యారు.

# వైభవంగా నరసింహస్వామి మాలాధారుల మండల పూజ

## హాజరైన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని మల్లాపురం గ్రామ పరిధిలో వెలిసిన శ్రీ లక్ష్మీ నవనరసింహస్వామి దీక్ష చేపట్టిన మాలాధారులు ఆదివారం నిర్వహించిన మండలపూజ వైభవంగా జరిగింది. మాల ధరించి 41 రోజులైన సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో అర్చకులు సుబ్రహ్మణ్యం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీక్షా స్వాములు 14 సోపానాలు ఏర్పాటు చేసి, స్వామి వారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పాల్గొని ఆలయం లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బీవీన్ తిప్పేస్వామి, సభ్యులు ధర్మన్న, సత్యనారాయణ, నరసింహులు, గురునాథ రెడ్డి, రామిరెడ్డి, ఆనంద్ రెడ్డి, టీడీపీ నాయకులు ఎమ్మారెఫ్ హనుమంతు, పసుపులేటి రాజు, జోగప్ప, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడీపీతోనే సంక్షేమం అభివృద్ధి - ఎమ్మెల్యే



**గుత్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్రభివృద్ధితో పాటు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల సంక్షేమం సకాలంలో అందజేయడం టిడిపితోనే సాధ్యమని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం పట్టణంలోని అనంతపురం రోడ్డు నందు టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తనయుడు యువ నాయకులు పామిడి గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం అర్థిక లోటు ఉన్నప్పటికీ పెదల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను నేరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబునాయుడు ముందుకేళ్తున్నారు. సూపర్ సిక్స్ పథకల్లో బాగంగా అన్నదాత సుఖీభవ, తల్లికివందనం, కొన్ని ఎండ్లుగా బుడగ జంగాల పోరాటం ఎన్డీయే కూటమి కృషితో బేడ బుడగ జంగాల కులస్తులు కల నేరివేరుతున్నట్లు అయన తెలియజేశారు. అమలుపై జరిగిన అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ కేటాయించిన వాటిపై అయన వివరించారు.

**పార్టీ అభివృద్ధి కి కష్టపడిన వారికి న్యాయం చేస్తాం :** అపోహలు వీడి తెలుగుదేశం పార్టీకి కష్టపడిన నాయకులు కార్యకర్తలకు గుమ్మనూరు కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటు అందరికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గత ఐదు నెలలుగా జరిగిన పాలన వేరు ఇప్పటినుంచి పాలన వేరు అన్నారు. అందరి సహకారంతో పార్టీ బలోపేతం చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయకేతనం ఎగరవేయాలన్నారు. మండలంలో ఏ సమస్య ఉన్న నాకు ఈశ్వర్ స్థానిక నాయకులు దృష్టి కి తీసుకుని సమస్యలు పరిష్కారం చేసుకోవాలన్నారు. అపోహలు వదిలి అందరూ కలసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం త్వరలో మండలంలోని పట్టణ గ్రామంలోని సచివాలయంలో పర్యాటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి,టిడిపి సీనియర్ నాయకులు జిలాన్, దిల్కాశీనా, ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, ప్రతాప్ చిన్నరెడ్డి, యాదవ్ తో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మెట్టు గోవిందరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలం బ్రహ్మసముద్రం గ్రామ సర్పంచ్ కే వన్నప్ప ప్రమాదవశాత్తు బైక్ నుండి క్రిందకు పడి హాస్పిటల్ నందు చికిత్స పొంది గ్రామానికి విచ్చేశారు. విషయం తెలుసుకొన్న రాయదుర్గం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీ మెట్టు గోవిందరెడ్డి ఆదివారం సర్పంచ్ వన్నప్ప స్వగృహం నందు పరామర్శించారు. డాక్టర్ సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోని మీరు త్వరగా కోలుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, రూరల్ బ్యాంక్ అధ్యక్షులు తిమ్మప్ప చౌదరి, మాజీ అధ్యక్షులు మారంపల్లి మారెన్న, ఎంద్రాకాయల వండరప్ప, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ కన్వీనర్ ఆలూరు చిక్కన్న శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**హక్కుదారుల సౌలభ్యం కోసం రిజిస్ట్రేషన్లను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో అమలు చేస్తున్న ఎనీ వేర్ విధానాన్ని కొందరు అధికారులు తమ స్వార్థ ప్రయోజనం కోసం దుర్వినియోగం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో లోటుపాట్లు, లొసుగులు బాగా తెలిసిన కొందరు అధికారులు అవినీతిపరులతో కుమ్మక్కై కోట్లు విలువచేసే భూములను కాజేస్తున్నారు.**
**అసలు విషయానికొస్తే..**

**డాక్యుమెంట్ ప్రకారమే రిజిస్ట్రేషన్..** ఎనీవే ద్వారా వన్‌బి అడంగల్, లింక్ డాక్యుమెంట్ లేకపోయినా... కోర్టులలో ధర్మవరం మండలం పోతుల నాగేపల్లి సర్వే నెంబర్ 26-1 65 సెంట్ల భూమిని ఏ విధంగా అసలు వారసులకు కాదని ఎనీ వేర్ ద్వారా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేశారని నేటి దినపత్రిక సూర్య వివరణ కోరగా స్పందించిన సబ్ రిజిస్టర్ శ్రీరాములు నాయక్ మేము డాక్యుమెంట్ ప్రకారమే రిజిస్ట్రేషన్ చేశామని సమర్థించుకున్నారు.
**-- సికేపల్లి సబ్ రిజిస్టర్ శ్రీరాములు నాయక్..**

# శ్రీరాములు శరగోపం!






**ఆ సబ్ రిజిస్టర్‌కు అవినీతి అస్త్రంగా ఎనీవేర్ విధానం**

**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్:**

ధర్మవరం మండలం పోతులనాగేపల్లి పంచాయతీలోని సర్వేనెంబర్ 26-1 లో 20, 20, 25 మొత్తం 75 సెంట్లు భూమి ధర్మవరం కోర్టులో ఉంది. అయితే ఈ భూమిపై కన్నేసిన కొందరు ఎలాగైనా ఈ భూమిని కాజేయాలని పన్నాగం పన్నారు. అయితే ఈ భూమిని తమ వశం చేసుకునేందుకు అసలు వారసులను పక్కనపెట్టి పంచాయతీ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులతో ములాకత్ అయ్యారు. ఇంకేముంది తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా పాపాల వాటాను పంచుకునే పనిలో పడ్డారు. భారీ మొత్తంలో చేతులు మారడంతో తొలుత పంచాయితీ కార్యదర్శి ని ప్రలోభాలకు గురిచేసి ఆ స్థలంలో ఎలాంటి నివాసగృహం లేకపోయినా పక్కన ఉన్న నివాసగృహం డోర్ నెంబర్ వేసి తప్పుడు రసీదు పుట్టించాడు. అంతే.. తర్వాత పని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి షిఫ్ట్ అయింది. సికేపల్లి సబ్ రిజిస్టర్ శ్రీరాముల నాయక్ తన అనుభవాన్ని అంతా రంగరించి ఎనీ వేర్ సౌలభ్యాన్ని అస్త్రంగా వినియోగించారు. అనంతపురం రిజిస్ట్రేషన్ కార్యాలయం ద్వారా డాక్యుమెంట్ నెంబర్లు 2960, 2961, 2962 పుట్టించి ఒకే సర్వేనెంబర్ 26-1 లో 20 సెంట్లు, 25 సెంట్లు, మరో 20 సెంట్లు చేశారు.

- **కోర్టులలో ఉన్న భూమికి నకిలీ వారసులతో అక్రమ రిజిస్ట్రేషన్**
- **చేతులు మారిన భారీ నగదు...**
- **వన్ బి అడంగల్, లింక్ డాక్యుమెంట్ లేకపోయినా..**
- **కోట్లు విలువచేసే 65 సెంట్ల స్థలానికి సికేపల్లి సబ్ రిజిస్టర్ శ్రీరాములు నాయక్ శరగోపం**
- **జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు ఉన్న బేఖాతర్**

## కోర్టులలో ఉన్న భూమికి సికేపల్లి సబ్ రిజిస్టర్ శ్రీరాములు నాయక్ శరగోపం..

### జాయింట్ కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..

ధర్మవరం మండలం పోతుల నాగేపల్లి పంచాయతీ పోతుల నాగేపల్లి గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 26-1 లోని 65 సెంట్ల భూమి ధర్మవరం కోర్టు, ఆర్డిఓ కోర్టులో ఉంది. అదేవిధంగా జాయింట్ కలెక్టర్ కూడా అసలైన వారసులకే హక్కు ఉన్నట్లు ఉత్తర్వులు ఇచ్చారు. అయినప్పటికీ అసలు వారసులకు కాకుండా ఏ విధంగా సికేపల్లి రిజిస్టర్ శ్రీరాములు నాయక్ తప్పుడు డాక్యుమెంట్లు ఎనీ వేర్ ద్వారా సృష్టించి వారసులు కాని వారికి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడమే ఇక్కడ సమస్య. ఇలా రిజిస్ట్రేషన్ చేయడం ఇది మచ్చుకు మాత్రమే..

గతంలో చేసిన ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్లు అనేకం వెలుగులోకి **నేటి దినపత్రిక సూర్య** ఆధారాలతో తీసుకురాబోతోంది.

# నిర్లక్ష్యం.. నిండా నిర్లక్ష్యం...

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అధికారుల తీరు తీవ్ర నిర్లక్ష్యం**
**ప్రతిరోజు 12 వేల రూపాయల ఆక్సిజన్ వృధా..**
**మరమ్మతుకు నోచుకోని వైనం..**
**కుంటి సాకులు చెబుతూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం**
**లక్ష రూపాయల ప్రభుత్వ సొమ్ము వృధా.....**









**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి ఈ వ్యవహారం మరో నిదర్శనంగా మారింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా నిలిచింది. మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సూర్య రెండు రోజుల క్రితం "ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆక్సిజన్ లీక్" అంటూ కథనాన్ని ప్రచురించింది. పేద ప్రజల ప్రాణాలు అంటే కనీసం లెక్కలేని అధికార యంత్రాంగం రెండు రోజులు గడిచిన దానిని మరమ్మతు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇందుకు కారణం మామూలు అందించడంలో తమకు ఏమి మిగులుతుందని కక్కుర్తి పడిన అధికార యంత్రాంగం ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి నిదర్శనంగా మారారు.

ఇంతటి దిగజారి వ్యవహరించాల్సిన అవసరం ఏమిటని అక్కడి వైద్యులే ప్రశ్నిస్తున్నారు. లక్షలకు లక్షల వ్యయాన్ని నేల పాలు చేస్తూ తమ క్యాబిన్ అత్యంత అందంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రభుత్వ ఖజానాకు గండి పెడుతున్న అధికార యంత్రాంగం కేవలం పదివేల లోపు రూపాయలకు సంబంధించిన వాల్వ్ ఏర్పాటు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితికి అధికార యంత్రాంగమే ప్రధాన కారణం అంటూ తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## గత పది రోజుల నుంచి లీక్ అవుతున్న పట్టించుకోని వైనం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉన్నతాధికారుల కనుసన్నలలోనే వారు రోజూ తమ కార్యాలయానికి వెళ్లే చోటే ఆక్సిజన్ లీక్ అవుతూ తీవ్రమైన శబ్దాన్ని కూడా చేస్తోంది. వాటిని చూస్తూ కనీసం ఆ వైపుగా అడుగులు కూడా వేయని దుర్భరమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొని ఉందంటే అందుకు ప్రధాన కారకులు ఎవరు అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తూ తూ మంత్రంగా పర్యవేక్షణలో నిర్వహించి కింది స్థాయి ఉద్యోగుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ పేద ప్రజల ప్రాణాలకు ఎంతో అవసరమైన ఇలాంటి వ్యవహారంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. గత పది రోజుల నుంచి ఆక్సిజన్ లీక్ అవుతున్న పట్టించుకునే నాథులే కరువయ్యారు. రోజువారీగా అర్ధ టన్ను ఆక్సిజన్ లీక్ అయిందని, దీని ప్రకారం ప్రతిరోజు 12 వేల విలువచేసే ఆక్సిజన్ నేల పాలయిందన్నారు. దీంతో ప్రభుత్వ సొమ్ము ఒక లక్ష ఇరవై వేలు ప్రభుత్వ ఖజానాకు గండి పడిందని దీనిని సంబంధిత అధికారులతో భర్తీ చేయాలని అక్కడి వైద్యులే సూచిస్తున్నారు. ఇంతటి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి ఉన్నతాధికారుల తీరు సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సూర్య కథనానికి స్పందన

## సమస్యను పరిష్కరించిన అధికారులు



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలోని ఓరువాయి రోడ్డు నందు సైడ్ కాలువ పై భాగం పూర్తిగా దెబ్బ తినడం జరిగింది. ఆ రోడ్డు మార్గా న ప్రయాణించే వాహన దారులు ఆ గుంతలో ఎన్నో ఇబ్బందులు పడుతూ ఆ గుంతలో సైతం వాహనాలు ఇరుక్కుని నానా ఇబ్బందులు పడ్డ సందర్భం అందరికీ విధితమే. ప్రజా సమస్యను తమ సమస్య గా భావించి నేటి దినపత్రిక సూర్య ఈ సమస్య పై కథనాన్ని ప్రచురించడం జరిగింది. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేసింది. సకాలంలో స్పందించిన సంబంధిత అధికారులు. ఆదివారం మధ్యాహ్నం మరమ్మతు పనులు చేపట్టారు. సమస్యను పరిష్కరించిన అధికారులకు, పరిష్కారానికి కృషి చేసిన నేటి దినపత్రిక సూర్య కు ప్రజానీకం కృతజ్ఞతలు తెలిపారు.

## బాడీ బిల్డింగ్‌లో అనంత క్రీడాకారుడు

## వరుస విజయాలతో జయకేతనం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం పట్టణానికి చెందిన ఛారుగుండ్ల శివ తేజ బాడీ బిల్డింగ్ పోటీలలో వరసగా విజయ కేతనం ఎగరవేయడం జరిగింది ఇటీవల 80 కే జీ ల కేటగిరి లో మిస్టర్ ఇండియా , మిస్టర్ సౌత్ ఇండియా, మిస్టర్ ఆంధ్ర , మిస్టర్ హైదరాబాద్ అవార్డు లను కైవసం చేసుకున్న విషయము విదితమే. ఈ సందర్భంగా పట్టణము లోని కోర్టు రోడ్ లోని మార్వెల్ జిమ్ స్టూడియో వారు శివ తేజా ను సత్కరించారు. జిల్లా రెవెన్యూ అధికారి మల్లోల ముఖ్య అతిథిగా పాల్గొని శివ తేజా ను మెమెంటో తో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మల్లోల మాట్లాడుతూ మిస్టర్ ఇండియా బాడీ బిల్డింగ్ చాంపియన్ గా శివ తేజ 80 కేజీల కేటగిరి లో జాతీయ స్థాయి లో అవార్డు తీసుకొని వచ్చి అనంత పురమునకు వన్నె తెచ్చారని , నిరంతర కఠోర శ్రమ, పట్టుదల వల్లనే ఇది సాధ్యమవుతుంది వారిని ప్రశంసించారు. అలాగే బాడీ బిల్డింగ్ చాంపియన్ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్వెల్ జిమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రసిద్ధి గాంచిన దేవాలయాలకు డబుల్ లైన్ రోడ్డు మంజూరు చేయాలి

### పీఎం నరేంద్ర మోడీకి లేఖ వ్రాసిన బిజెపి నాయకులు



పుట్లూరు,మేజర్ న్యూస్ : ప్రసిద్ధి గాంచిన దేవాలయాలకు డబుల్ లైన్ రోడ్డు మంజూరు చేయాలని శింగనమల నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బిజెపి నాయకులు లేఖ వ్రాశారు. వివరాలోకి వెళితే దేశం లో వివిధ రాష్ట్రాల్లో ఉన్నటువంటి పురాతన ఎండోమెంట్ కింద ఉన్న దేవాలయాలను, ప్రసిద్ధి గాంచిన కొన్ని దేవాలయాలకు వాటిలో తమిళనాడులో ఉన్నటువంటి అరుణాచలం (తిరువన్నామలై) గుడి పక్కన అరుణాచల గిరి ప్రదక్షిణ చేయడానికి ప్రతి పౌర్ణమికి లక్షల మంది భక్తులు వస్తుంటారు.గిరి ప్రదక్షిణ వాహనాలు తిరిగు ప్రదేశంలో ఉన్నది.గిరి ప్రదక్షిణ అనేది భక్తి భావంతో చేయాలి అందుకు కొండ చుట్టూ ఒక రోడ్డు నిర్మాణం చేసి అక్కడ గిరిప్రదక్షిణ ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఏపిలోని ప్రసిద్ధి గాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రానికి సింగల్ లైన్ రహదారి వున్నదని ఆ రహదారిని డబల్ లైన్ మార్గంగా నిర్మించాలని కోరారు. శ్రీశైలంఐపుణ్య క్షేత్రంనకు రైలు సదుపాయం కల్పించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు రామ్మోహన్,హరినాథ్ రెడ్డి,రామాంజనేయ రెడ్డి, మధుసూదన్,గోపాల్ పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులు ఆదుకోండి

### – జిల్లా కలెక్టర్ ను కోరిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రైతులు ను ఆదుకుంటాడని నాకు నమ్మకం ఉంది అని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు . ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆదివారం మాట్లాడుతూ కురిసిన అకాల వర్షం నికి అరటి, మొక్కజొన్న, బొప్పాయి, పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కోరారు.పెద్దవడుగూరు, పెద్దపప్పూరు, యాడికి, పుట్లూరు, ఎల్లనూరు మండలాల్లో వందల ఎకరాలు పంట నష్టం జరిగిందని తెలిపారు.దెబ్బతిన్న పంటల నష్టాలను అధికారులు అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపి కలెక్టర్ రైతులను ఆదుకోవాలని కోరారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే రైతుల ఆత్మహత్యకు దారి తీస్తుందని తెలిపారు.వ్యవసాయ రంగం అభివృద్ధి పై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాడని అన్నారు.అరటి ఎగుమతి కోసం తాడిపత్రిలో పర్యటించి విదేశీయులతో చర్చించడం జరిగిందన్నారు.







# ముస్లింలకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఏర్పాటు

### – ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు చేస్తూ ప్రతిరోజు ఐదు పూటలా నమాజ్ (ప్రార్థనలు) నిర్వహిస్తారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు ఆదివారం కదిరి పట్టణంలోని షాలిమార్ ఫంక్షన్ హాల్ నందు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మొదటగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ముస్లిం మత పెద్దలు ఫయాజ్ మౌలానా, షహమీర్ ఖాద్రి, సమీముల్లా మౌలానా లు ఉపవాస దీక్ష విరమణ అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అక్కడే ముస్లిం మత పెద్దలు, ముస్లిం లతో కలిసి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నమాజ్ నిర్వహించారు. కదిరి నియోజకవర్గం లోని ముస్లిం మైనార్టీలు రంజాన్ పర్వదినం సుఖసంతోషాలు జరుపుకోవాలని ఎమ్మెల్యే కందికుంట ఆకాంక్షిం చారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు స్వయంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ భోజనం వడ్డించడం జరిగింది. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు తనవంతుగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మైనార్టీ యువతుల పెళ్లిళ్ల కోసం దుల్హన్ పథకం ప్రవేశపెట్టారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోని ముస్లిం మైనార్టీల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, నియోజకవర్గంలో తమ వంతుగా వారికి మసీదుల వద్ద ఇల్లు నిర్మించడానికి కృషి చేస్తున్నామని ఇదే విషయాన్ని హౌసింగ్ అధికారుల వద్ద కూడా పేర్కొన్నట్లు వివరించారు. ఇమామ్, మౌజన్ లకు స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మీ అందరి అభివృద్ధి సంక్షేమం తనపై బాధ్యత ఉందని, మీ బాగోగుల కోసం పనిచేస్తామని, ఈ విషయాన్ని మా నాయకుడు నేర్పించారని ఎమ్మెల్యే తెలిపారు. కదిరి ప్రజలు మంచి వాళ్లని సమర్థవంతమైన, నాయకత్వంతో పాటు పాలన అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ ముస్లిం మైనార్టీలకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, జనసేన నాయకులు మంచి శివశంకర్, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి మహిళా నాయకురాలు పర్వీన్ భాను, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, పట్టణ సిఐ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, కేఎస్ బహవుద్దిన్, హిదయ తుల్లా, జె ఎస్ మన్సూర్, కటిక ఖాదర్ భాష, ఇతర ముస్లిం మైనార్టీలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

### 'మనీ మైండ్' పాలకులారా..

# రోడ్లపై మలమూత్రాలు ప్రవహిస్తున్నాయ్..

### – నాలుగు రోజులుగా ప్రత్యక్ష నరకం – పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్



**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** "ఏడు రోజులకోసారి చుట్టపు చూపుగా పుట్టపర్తి మీటింగులకు వచ్చే ఎమ్మెల్యే సింధూర మ్మా... ఒక్కసారి బిఎస్ఎన్ఎల్ ఆఫీసు పరిసరాల్లో అడుగుపెట్ట వమ్మా... పన్నుల పేరిట ప్రజల నుంచి మనీ వసూళ్లు చేస్తూ.. ప్రజా వసతులను గాలికి వదిలేసిన మునిసిపల్ కమిషనర్ సారూ... మలమూత్రాలు డ్రైనేజీలో కలిసి రోడ్లపై కంపు కొడుతున్నాయ్.. ఓసారి ఇటు చూడరూ... ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ముఖం చాటేసిన ఓ ప్రతిపక్ష నేతలారా... కంపుకొట్టే మా వీధులను ఓసారి పరిశీలించి ఉద్యమించండి...

ఇదీ.. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రజల వేడుకోలు. అవును.. భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్యసాయి నడ యాడిన మహిమాన్వితమైన వీధులు... నేడు... మలమూత్రాల కంపు వెదజల్లు తున్నాయి. ఇది.. అక్షరాలా పాలకులు, మున్సిపల్ అధికారుల పాపమే. ఈ దృశ్యాలను చూసినవారి కడుపే ఇంత మండిపోతుంటే.. సెక్షన్ నరక అనుభవిస్తున్న ప్రజల ఘోష ఎలా ఉంటుందో.. ఇక.. మాటల్లో చెప్పలేం. నిజమే.. ప్రశాంతి నిలయానికి కేవలం పది అడుగుల దూరంలో ఉన్న సాయి టవర్స్ ( పుట్టపర్తిలో ప్రముఖ హోటల్స్) పక్క వీధులు భూగర్భ డ్రైనేజీ పొంగిపొర్లడంతో కంపు కొడుతున్నాయి. మ్యాన్ హోల్స్ చెత్తాచెదారంతో పూర్తిగా మూసుకుపోవడంతో అందులోని మలమూత్రాలు సైతం డ్రైనేజీ నీటితో కలిసి వీటిల్లో ప్రవహిస్తున్నాయి. దీంతో అడుగుపెట్టడానికి కూడా వీలు లేక స్థానికులు, అపార్ట్మెంట్ల వాసులు నాలుగు రోజులుగా ప్రత్యక్ష రకం చూస్తున్నారు. మున్సిపల్ అధికారులకు మనీ వసూళ్ల పైనే తప్ప ప్రజల సౌకర్యాలపై ఏమాత్రం శ్రద్ధ, బాధ్యత లేకుండా పోతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యతో పాటు, డ్రైనేజీ సమస్యను కూడా పరిష్కరించలేని అసమర్థ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పనితీరుపై పట్టణ ప్రజలు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. ప్రజా ఉద్యమాలను గాలికి వదిలేసిన ప్రతిపక్ష పార్టీల నేతల బాధ్యత రాహిత్యాన్ని కూడా ప్రజలు ఎండగడుతున్నారు. ముక్కులు మూసుకున్న భరించలేని దుర్గంధం నెలకొనడంతో ప్రాణాంతకమైన అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పట్టణ వాసులు వాపోతున్నారు. నిత్యం సాయి టవర్స్ దగ్గర నుంచి.. బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ చివరిదాకా డ్రైనేజీ నీరు ప్రవహిస్తుండడంతో తాము అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పట్టణంలోని అన్ని వార్డులలో.. చెత్తాచెదారాన్ని తొలగించడంతోపాటు, మలమూత్రాలతో కంపు కొడుతున్న వీధులను శుభ్రం చేయాలని, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని పలువురు కోరుతున్నారు.

## పంట నష్టం అంచనా వేయండి – ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



**నార్పల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ పరిధిలో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టాన్ని,సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి అంచనా వేయాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశించారు. పుట్లూరు,యల్లనూరు మండలాలలో అరటి, బొప్పాయి,మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు.పంట చేతికందే సమయంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోవడం చాలా బాధాకరమని శింగనమల నియోజకవర్గ హార్టికల్చర్ కు సంబంధించిన అధికారులు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ సిబ్బందితో కలిసి పరిశీలించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సూచించారు. అనంతపురం జిల్లా కలెక్టర్ స్పందించి, రైతులకు పంటనష్ట పరిహారం అందేలాగా చర్య లు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరారు.

# మండలంలో గాలి వాన బీభత్సం

## సుమారు 200 ఎకరాలకు పైగా అరటి తోటలు పంట నష్టం



తాడిమర్రి మేజర్ న్యూస్ తాడిమర్రి మండలంలోని దాడి తోట నాయన పల్లి తురక వారి పల్లి గ్రామాలలో శనివారం నాడు రాత్రి కురిసిన గాలివాన బీభత్సానికి దాదాపుగా 200 నుంచి 300 ఎకరాలకు పైగా అరటిపంట నేలకొరిగింది విపరీతమైన వడగండ్ల వర్షం కురవడంతో పంట దెబ్బతిని రైతులు సుమారు లక్షలలో నష్టపోయారు అయోమయ స్థితిలో రైతులు ఉన్నారు ఈ సందర్భంగా రైతులు అకాల వర్షంతో మాకు తీవ్ర పంట నష్టం జరిగిందని ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేయుచున్నారు

# బీఎస్పీ నాయకురాలికి ఆర్థిక సాయం



ధర్మవరం మేజర్ న్యూస్: షుగర్ వ్యాధితో ఇబ్బందులు పడుతున్న ధర్మవరం నియోజక వర్గం బిఎస్పి బి సి మహిళా నాయకురాలు కాశెట్టి కళ్యాణి కి ఎమ్మార్పీఎస్ నాయకులు తమ వంతు ఆర్థిక సహకారం అందించారు. కళ్యాణికి షుగర్ వ్యాధి ఉండడంవల్ల గత కొద్దిరోజులు క్రితం కాలుకు గాయమై అది సెప్టిక్ గా మారి చివరికి మోకాలి వరకు కాలును తీసివేసే పరిస్థితి ఏర్పడింది. ఆమెకు మెడికల్ ఎక్విప్మెంట్ దాదాపు 50 వేల రూపాయల వరకు అవసరము ఉన్నందున ప్రస్తుతం శ్రీ సత్య సాయి జిల్లా కమిటీ తరుపున 5000 మరియు దర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి సాకే వినయ్ కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు నాయకులు సాకే ఆంజనేయులు కేశగాళ్ల వెంకటేష్ సహకారంతో ఆదివారం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీఎస్పీ నాయకులు మరియు కార్యకర్తలు దాతలు ఎవరయినా ఆమెకు ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా బిఎస్పి అధ్యక్షులు ఏ స్ రాయుడు సాకే వినయ్ కుమార్ కోరారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



యల్లనూరు,మేజర్ న్యూస్ : యల్లనూరు,పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల ,మడ్డిపల్లి,రంగరాజు కుంట తదితర గ్రామాలలో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాల వలన రెండు మండలాలో మొక్కజొన్న , అరటి, బొప్పాయి, టమోటా తదితర రకాల పంటలు దెబ్బ తినడం జరిగిందని బిజెపి నాయకులు తెలియజేశారు. రైతులు పంటల మీద ఆశ పెట్టుకొని జీవిస్తున్నారని ఆకాల వర్షాల వలన రైతులకు చాలా పంట నష్టం కలిగింది. నష్టం జరిగిన ప్రతి రైతుకు పరిహారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి, ఫ్లోర్ మండల అధ్యక్షుడు గురిజారి సుబ్బారాయుడు, ఉపాధ్యక్షుడు తిరునాగరి ఆంజనేయస్వామి, ప్రధాన కార్యదర్శి మూలి మహేశ్వర్ రెడ్డి,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ కార్యదర్శి-6 నూతన జిల్లా కమిటీ ఎంపిక




పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:- శ్రీ సత్య సాయి జిల్లా పంచాయతీ కార్యదర్శి-6(డిజిటల్ అసిస్టెంట్)జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం సాయి ఆరామంలో జిల్లా ఇన్చార్జి దాదిగిరి చౌడప్ప ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దాదిగిరి చౌడప్ప జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జనరల్ సెక్రటరీ లోకేష్, వైస్ ప్రెసిడెంట్ ప్రశాంతి, భార్గవ్ చౌదరి ట్రెజరర్ గా ఘని రసూల్ , జాయింట్ సెక్రటరీస్ గా బాలాజీ, సాదిక్ భాషా, సతీష్, శంకర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ గా టీ ప్రకాష్, అశోక్, చంద్రశేఖర్ రవికాంత్ లను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. . ఈ సమావేశానికి హాజరైనటువంటి సభ్యులందరూ జిల్లా కమిటీ కి ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# నేటి నుండి భూ రీసర్వే ప్రారంభం

## - తహసిల్దార్ లక్ష్మీ నరసింహం



అమరాపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నిద్రగట్ట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన రెండవ విడత భూ రీ సర్వే నేటి నుండి ప్రారంభిస్తామని తహసిల్దార్ లక్ష్మీ నరసింహం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ సచివాలయం వద్ద భూ రీ సర్వే పై గ్రామసభను నిర్వహించి, అనంతరం ర్యాలీ చేపడతామని ఆయన తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని వివిధ రకాలుగా అనారోగ్యం తదితర వాటిపై వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి సవితమ్మ అందజేశారు. అందుకున్న వారి వివరాలు ఎంఎస్ లీలావతి రూ.61,424లు, కే రమేష్ రూ.68,009లు, పి బాబు రూ.25,424లు, పూజారి జగన్నాథ్ నాయక్ రూ.1,10,902లు, యు రమాదేవి రూ.25,541లు, సుజాతమ్మ రూ.30028లు, మల్లేశ్వరి రూ.1,34,218లు, మరువపల్లి గోపి రూ.37,836లు, గాజుల రవి రూ.39,519లు, వెంకటరమణ 54,986రూపాయల చెక్కులను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ బాధితులకు అందజేశారు. అందుకు ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లకండి : డీఎస్పీ

## - విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ ఆదేశాల మేరకు హిందూపురం డిఎస్పి కెవి మహేష్ పర్యవేక్షణలో హిందూపురం టూ టౌన్ పరిధిలోని ఆటోనగర్ కాలనీలో సీఐ లు, కరీం, జనార్ధన్ ఎస్సై, స్పెషల్ పార్టీ పోలీసులు, సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లతో పాటు ఇళ్లను రౌడీ షీటర్ లు, ట్రబుల్ మాంగర్స్, ఇళ్లను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా మద్యం అమ్మే నివాసాలను తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో బెంగళూరు విస్కీ 45, ఓల్డ్ అడ్మిరల్ 19 బాటిల్ ను సీజ్ చేశారు. వాటితో పాటు లైసెన్సు లేని మూడు ఆటోలు 12 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం అనుమానస్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించి రోడ్ సేఫ్టీ, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్, శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని, జీవితాలు నాశనం చేసుకోవద్దని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని పోలీసు కాంప్లెక్స్ వద్ద కామ్రేడ్ భగత్ సింగ్ 94 వర్ధంతి వేడుకలను వామపక్ష పార్టీలు ఆదివారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. దేశం కోసం, యువత కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన ధీరశాలి భగత్సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, మండల కార్యదర్శి మల్లేష్, శివ కుమార్, బాబు, షాషు, ఈశ్వరయ్య, చంద్రమోహన్రెడ్డి, వెంకట్రాముడు, చంద్రకళ, ధను, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సభ్యులు కే రహీం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ విగ్రహానికి నివాళులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి మున్సిపల్ శానిటిరి ఇన్స్పెక్టర్ శంకర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ ఆ పేరు వింటేనే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. ఆ పేరులోనే ప్రవహించే ఒక నూతన ఉత్తేజ ఉందనీ వారి త్యాగం కోట్ల మందికి భావితరాలకు స్పూర్తిని ఇస్తుంది. బ్రిటిష్ వలస బంధనాల నుంచి విముక్తి పోరాటానికి పునాది వేసిన నాయకుడు. అప్పటివరకు సాగిన స్వతంత్ర పోరాటానికి తను ఒక కొత్త రూపాన్ని ఇవ్వడమే కాకుండా నిరాశలో, నిస్పృహలో ఉన్న నాటి యువతకు ఒక నూతన ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలిగించారని ఆయన పేర్కొన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని మడ్డిపల్లి, కుమ్మనమల, మడుగుపల్లి, ఎల్లుట్ల,చెర్లోపల్లి తదితర గ్రామాలలో శనివారం కురిసిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం ధాటికి అరటి,బొప్పాయి పంటలు పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకునేలా వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఏపి రైతు సంఘం పుట్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మడ్డిపల్లి గ్రామంలో నేలకొరిగిన అరటి తోటలను రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వీటి రామాంజనేయులు,రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గోపాలకృష్ణ,సత్తార్, గోపాల్ యాదవ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ రైతులు సాగు చేసినటువంటి పంటలు చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాల రూపంలో పంటలు సాగు చేసిన రైతులు నష్టం పోవడం జరుగిందని తెలిపారు. ఉద్యాన,వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పంటల నష్టం అంచనా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల ఉపాధ్యక్షుడు బుసగాని చిన్న కృష్ణుడు యాదవ్, రైతులు రంగనాయకులు,శేఖర్ రెడ్డి,రమణారెడ్డి,నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటికలో కంప చెట్లు, పిచ్చి మొక్కల తొలగింపు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే బాలకృష్ణ సేవా స్ఫూర్తితో మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డ్ ఎస్ సడ్లపల్లిలోని శ్మశాన వాటికలో ఉగాది, శ్రీ రామనవమి పండుగలకు సందర్భంగా స్వర్గస్తులైన పెద్దలకి పూజలు చేసుకోవడానికి అనుగుణంగా స్మశానం మొత్తం కంపచెట్లు, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రంగా వార్డు కౌన్సిలర్ సునీత వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ కు, కౌన్సిలర్ సునీత వెంకటేశ్వర రెడ్డి కి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, నారాయణప్ప, శివారెడ్డి, బసప్ప, కిష్టప్ప, రామప్ప, దీలిప్ రెడ్డీ, ప్రదీప్ రెడ్డీ, చాకలి మనోహర్, మారుతీ, వెంకటనరాయణప్ప, మారుతీరెడ్డీ, రామప్ప ఎలక్ట్రీషియన్, నాగిరెడ్డి, కొండప్ప, వార్డు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## ధర్నాను జయప్రదం చేయండి... సిపిఎం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆకుతోటపల్లి జగనన్న కాలనీ లో పలు సమ!స్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకులు వివి. రమణ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ జగనన్న కాలనీ లో మౌలిక సదుపాయాలు కరెంట్, రోడ్లు డ్రైనేజీ, నీళ్లు, స్మశానం వాటిక స్థలం తదితర సమస్యలు, పరిష్కరించాలని,అమడగూరు, ఒడిసి, నల్లమాడ మండలంలో చెరువు లకు హంద్రీ నీవా ద్వారా నీళ్లు ఇవ్వాలని, వలసలు ఆపాలని, ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి వలసలు ఆపాలి, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కార్మికుల పై రాజకీయ వేధింపులు ఆపాలి, కార్మికులు, అందరికీ పర్మినెంట్ చేయాలని ఈనెల 25న కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు, రైతులు, కూలీలు ,కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కుళ్లాయప్ప, రైతు సంఘం రామిరెడ్డి, రామంజి బాషా,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి



తలుపుల, మేజర్ న్యూస్: స్వాతంత్ర సమర యోధుడు భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమా లలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామ సమరంలో బ్రిటిష్ వారితో అతి చిన్న వయసులో పోరాడి చరిత్రలో నిలిచారన్నారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు, ఎద్దుల రాముడు, జగిలి ఈశ్వరయ్య ,ఎల్వి రమణ, భగత్ సింగ్ అభిమాని షామీర్ భాష ,అంజి, చంద్ర, రాజు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ జన్మదిన వేడుకలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ జన్మదినం సందర్భంగా ఆదివారం పట్టణంలోని వారి ఆఫీస్ లో పార్టీ నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఆయనకు బిజెపి నాయకులు, పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ టీ అంజినేయులు, భాజపా సీనియర్ నాయకులు రో ద్దం ఉత్తమ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు డి ఎల్ ఆంజనేయులు , ఓబీసీ జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి , జిల్లా కార్యదర్శి నాగార్జున , ప్రతాప్, ఎన్ పి కుంట ఉత్తమ్ రెడ్డి జోనల్ ఇంచార్జ్ హరినాయక్, శ్రీనివాసులు నాయక్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, బాబు హర్షవర్ధన్ యాదవ్ గంగాధర, కమ్మల వేమ నారాయణ, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళి



శింగనమల,మేజర్ న్యూస్ :అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి దేశానికి స్వేచ్ఛ వాయువులు అందించి అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా తరిమెల ప్రభుత్వ వసతి గృహం నందు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.

## ఇమామ్, మౌజన్‌లకు రంజాన్ తోఫా

కదిరి, మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ పండుగ ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకోవాలని ఆదివారం పట్టణంలోని మదనపల్లె రోడ్డులో ఉన్న ప్రభుత్వ కాజీ ఆఫీస్ రఫీక్ కార్యాలయంలో ఇతర ఏ అన్వర్ల్ హోదాలో కదిరి నియోజకవర్గంలో మండలాల్లో మసీదులకు చెందిన ఇమామ్, మౌజన్ లకు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ నాయకులు సాదత్ అలీ ఖాన్ రంజాన్ తోఫా ను అందించారు. మజీద్ లో విధులు నిర్వహిస్తున్న ఇమామ్, మౌజన్లు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఆకాంక్ష తో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వారికి తుపాను అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రఫీక్ సాహెబ్, ఎంఐఎం పార్టీ ఇంచార్జ్ అక్బర్ ఖాన్, 15వ వార్డు కౌన్సిలర్ ఇలాహి, వైసీపీ యువ నాయకులు ఫైజ్ ఖా, జిలాన్, నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.



### ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంలో కీలక పాత్ర పోషించిన

## ఎమ్మెస్ రాజును సన్మానించిన దళిత నాయకులు

మరకశిర,మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ బిల్లు రాష్ట్రఅసెంబ్లీలో ఆమోదం పొందడానికి దళిత ఎమ్మెల్యేలను సమన్వయం చేస్తూ, ప్రభుత్వానికి దళితులకు మధ్యసంధానకర్తగా వ్యవహరిస్తూ, ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీ ఆమోదం పొందడం లో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిని స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనం వద్ద ఆదివారం నియోజకవర్గ దళిత కూటమి నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం అంబేద్కర్ ప్రతిమను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు వారు అందజేశారు. ఈ సందర్భంగా దళిత కూటమి నాయకులు మాట్లాడుతూ, దళితులకు ఇచ్చిన మాట కు కట్టుబడి దళితుల ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదం చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం సీఎం పవన్ కళ్యాణ్ కు కూటమి దళిత నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొంకల్లు కృష్ణ మూర్తి, మాజీ సర్పంచ్ సోమశంకర్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి బాబు, జనసేన మండల అధ్యక్షులు శివాజీ,, దళిత నాయకులు, మాజీ వార్డు మెంబర్ రంగప్ప, రాము పాల్గొన్నారు.

## మడకశిర హంద్రీనీవా బైపాస్ కెనాల్‌ని పునఃప్రారంభించాలి..

### - వైయస్సార్సీపీ సత్య సాయి జిల్లా అధికార ప్రతినిధి ఆనందంగా రెడ్డి

మడకశిర, మేజర్ న్యూస్:ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలోఆదివారం అనంతపురం పట్టణంలో బి.జి.ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఉమ్మడి అనంతపురం జిల్లాల అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం సాగునీటి ప్రాజెక్టులు విభజన హామీలు గురించి వారు చర్చించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న హంద్రీనీవా మడకశిర బ్రాంచ్ కెనాల్ వెడల్పు చేయాలని, గత ప్రభుత్వంలో మంజూరు చేసిన మడకశిర బైపాస్ కెనాల్ వెంటనే తిరిగి చేపట్టే విధంగా ఈ సమావేశ తీర్మానాల్లో చేర్చాలని ఆయన కోరారు. అదేవిధంగా కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల్లో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలన్నారు. పెనుకొండలో అర్ధాంతరంగా నిలిపివేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజ్ పనుల ను వెంటనే ప్రారంభించాలని ఆయనప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, తీర్మానం చేయాలని కోరారు....ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో



అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ రాజ్యసభలో ప్రకటించిన విధంగా ఒరిస్సాలోని కలహండి, బోలంగిర్, కో రాపుట్ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారని అదేవిధంగా ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ప్రకటించిన బుందేల?ండ్ తరహా ప్యాకేజీ కోసం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సంస్థ ద్వారా ప్రాజెక్టు రూపకల్పనకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కేజీబీవీ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి..

### - ప్రిన్సిపాల్ సువర్ణ



పరిగి మేజర్ న్యూస్ :మండలకేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ ( సిఈసి) వరకు 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశం కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సువర్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రవేశం కొరకు దరఖాస్తు లు స్వీకరించడానికి నోటిఫికేషన్ విడుదలైనట్టు పేర్కొన్నారు. ఏప్రిల్ 11 వ తారీకు లోపల ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నేడు శ్రీవారి హుండీ ఆదాయం లెక్కింపు

కదిరి, మేజర్ న్యూస్:పట్టణంలోని ఖాద్రీ లక్ష్మినరసింహ స్వామి వారి హుండీ ని నేటి ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు చేపడుతున్నట్లు ఆలయ ఉప కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉండి లెక్కింపులో పాల్గొనేవారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పురుషులు పంచె కండువాతో రావాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి రూరల్ పరిధిలోని వెంకటరెడ్డి పల్లి గ్రామం వద్ద ఆదివారం నాపరాల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బైకు ఢీకొనగా బైకులో ప్రయాణిస్తున్న శివ మురుగేషన్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ ప్రస్తుతం నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల లో నివాసం ఉంటున్నాడు. మృతుని కుటుంబ సభ్యులు మృతదేహం పై పడి బోరుమని విలపించారు.ఘటన స్థలానికి రూరల్ పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు



ముదిగుబ్బ మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుంజే పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి సోమవారం దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బిసలమానేంపల్లిలో నూతన ఆలయానికి విరాళం

లేపాక్షి ,మేజర్ న్యూస్: లేపాక్షి మండలం బిసలమానేపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి వడారి రామకృష్ణ కుటుంబ సభ్యులు సుమారు రూ. 35,000 విలువ గల ఎలక్ట్రికల్ వస్తువులు అందజేశారు. గతంలో భజన మందిరం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థలంలో నూతనంగా రామాలయాన్ని నిర్మిం చారు. రామాలయం నిర్మాణాలు చివరి దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో వడారి రామకృష్ణ కుటుంబ సభ్యులు 35,000 విలువ గల ఎలక్ట్రికల్ సామాన్లు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో వెంకటాచారి, అశ్వర్థ నారాయణ, గిరింద్ర, నారాయణ స్వామి, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షానికి నష్టపోయిన

# ఉద్యాన రైతులను ఆదుకుంటాం..

### – ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ – యల్లనూరు మండలంలో నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎంపీ

**యల్లనూరు,మేజర్ న్యూస్ :** అకాల వర్షానికి నష్టపోయిన ఉద్యాన రైతులను ఆదుకుంటామని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం యల్లనూరు మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి అరటి, ఇతర ఉద్యాన పంటలు నష్టపోగా ఉద్యాన శాఖ అధికారులతో కలిసి ఎంపి నష్టపోయిన పంటలను పరిశీలించారు. యల్లనూరు మండలం లోని నీర్జాంపల్లి గ్రామంలో రైతులు రాజమ్మ, సత్యనా రాయణ, పెద్దనారాయణ పొలంలో, తిమ్మంపల్లి గ్రామంలో రైతులు పెద్దారెడ్డి, జయచంద్రారెడ్డి పొలాల్లో, కొడవాండ్లపల్లిలో రైతు గోపాల్, కూచివా రిపల్లి, గొడ్డుమర్రి, శింగవరం, బొప్పేపల్లి, బుక్కాపురం గ్రామాల పరిధిలో పలువురు రైతుల పొలాల్లో నష్టపోయిన అరటి పంటలను ఎంపీ పరిశీలించడం జరిగింది. వడగళ్ల వాన పడడంతో కాయలు పగిలిపోయాయని, అరటి మొక్కలు కింద పడిపోయాయని రైతులు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులతో ఎంపీ మాట్లాడుతూ ఎన్ని ఎకరాలలో పంటలను సాగుచేశారు, పెట్టుబడి వివరాలు, ఎన్ని ఎకరాల్లో పంటలు నష్టపోయారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు



సంబంధించి క్షేత్రస్థాయిలో అంచనాలను తయారు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఉద్యాన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేలా చూస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. యల్లనూరు మండలంలో ఏడు గ్రామాలకు చెందిన 215 మంది రైతులు 971 ఎకరాల్లో అరటిపంట నష్టపోయింద న్నారు. అధికారులతో కలిసి నష్టపోయిన పనులను పరిశీలించామని, జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలు సాగు చేయగా, అవి చేతికందే సమయంలో పంటలు నష్టపోయాయని రైతులు పేర్కొన్నారన్నారు. పంటలు నష్టపోవడంతో ఇద్దరు రైతులు ఆత్మహత్యా యత్నం చేశారని, వారందరికీ భరోసా ఇస్తున్నామని, అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రైతులు అధైర్య పడవద్దని, నష్టపోయిన రైతులను ఆదుకుంటామని పేర్కొన్నారు. అంతకుముందు పంటలు నష్టపోవడంతో ఆత్మహత్యాయత్నం చేసిన రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఎంపీ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, ఎస్ఐ రామాంజున్ రెడ్డి, అధికారులు రైతులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం

### – సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం . మంత్రి సవితమ్మ

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : పట్టణంలోని వివిధ కాలనీలలో 1 కోటి 50 లక్షల రూపాయలతో పూర్తి చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించిన మంత్రి అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని బిసి సంక్షేమ జౌళిచేనేత శాఖామంత్రి సవితమ్మ పేర్కొన్నారు. గత ప్రభుత్వం అయిదే ళ్లలో చేయని అభివృద్ధి పనులను 9నెలల్లో చేసి చూపించాం. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళుతున్నామని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ అన్నారు. సోమందేపల్లిలో రూ.1కోటి 50 లక్షలతో పూర్తిచేసిన అభివృద్ధి పనులను మంత్రి సవితమ్మ ప్రారంభించారు. స్నేహలత నగర్ నందు 30 లక్షల రూపాయలతో, ద్వారకా నగర్ నందు 29 లక్షల రూపాయలతో, సప్తగిరి కాలనీ, సాయి నగర్ కాలనీ నందు 40 లక్షల రూపాయలతో అదే విధంగా గీతా నగర్ నందు 20లక్షల రూపాయలతో, నల్గొండ రాయునిపల్లి నందు 20లక్షల రూపాయల నిధులతో పూర్తి చేసిన సిసి రోడ్లు , డ్రైనేజీలను మంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతు అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, పని చేసాము కాబట్టే



ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలికారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఇప్పటికే ఉచిత ఇసుకను అమలు చేశామని, తెలిపారు. త్వరలో తల్లికి వందనం తోపాటు అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని తెలిపారు.

**చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం :** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం,యువగళం పాద యాత్రలో నేతన్నలకు నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు ఉచిత కరెంటు జీఓ ఇటీవల అసెంబ్లీలో విడుదల చేసిన సందర్భంగా,



సోమందేపల్లి మండల కేంద్రంలోని స్నేహలతానగర్ లో మంత్రి సవిత సమక్షంలో చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. చేనేతలు, మరమగ్గాల యజమానులు, మాస్టర్ వీవర్స్, ఇచ్చిన మాట నెరవేర్చినందుకు సియం చంద్రబాబుకు, మంత్రి లోకేష్ కు, మంత్రి సవితకు చేనేతలు, మరమగ్గాల యజమానులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమందేపల్లి మండలం కేంద్ర%శీ% ఒక క్లస్టర్ కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## చలివేంద్రాలతో ప్రజల దాహార్తిని తీర్చండి

### – చలివేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, మేజర్ న్యూస్: నిప్పుల కొలిమిని తలపిస్తున్న ఎండవేడిమి వల్ల ప్రజలు దాహంతో ఇబ్బందులు పడకుండా వారి దాహార్తిని తీర్చేందుకై పట్టణంలో ఎక్కువగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రజా సంఘాలు, వ్యాపారులకు పిలుపు నిచ్చారు. పట్టణంలోని పాత బస్టాండ్ బయట శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద సూర్యసేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల పల్లెల నుండి వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన ప్రజలకు దాహార్తిని తీరుస్తాయన్నారు. అలాగే గత 13 ఏళ్లుగా సూర్య సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం, అందులోనూ వారంలో మూడురోజుల పాటు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యసేవాసమితి అధ్యక్షులు పసుపులేటి వెంకటేశులు, ఉపాధ్యక్షులు ఒబేదుల్లా, కార్యదర్శి ఇల్లూరి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి దబ్బిడి శేఖర్, కోశాధికారి నరసింహులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# హనీట్రాప్ కేసులో నలుగురు అరెస్ట్

### – 4 సెల్ ఫోన్లు, రూ.45 వేలు నగదు స్వాధీనం –ఎస్ఐ నరేంద్ర

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలం లో హనీ ట్రాప్ కేసు సంఘటన నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 4 సెల్ ఫోన్లు, రూ. 45వేలు నగదును స్వాధీనం చేసుకు న్నట్టు యస్ఐ నరేంద్ర తెలిపారు. ఎస్సై తెలిపిన మేరకు వివరాలు ఇలా వున్నాయి. ఈనెల 17వ తేదిన గుర్తు తెలియని మహిళ నుంచి తన కు ఫోన్ వచ్చిందని లేపాక్షి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి. ఆమె ఫోన్లో తన తో చనువుగా మాట్లా డి, మాట్లాడిన సంభాషణను రికార్డు చేసుకుందన్నారు. ఈ రికార్డును ఇతరులతో కలిసి డబ్బుల కోసం తనను బ్లాక్ మెయిల్ చేసి తప్పుడు కేసులు పెడతామని బెదిరించి బలవంతంగా సుమారు రూ.1.05 లక్షల నగదు ఫోన్ పే రూపంలో వేయించు కుందన్నారు.

అయితే వారి కోసం గాలిస్తుండగా వారి కదలికలు గురించి వచ్చిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం 10 గంటల సమయం లో కొడికొండ – సిరా జాతీయ రహదారి కల్లూరు క్రాస్ రోడ్డు వద్ద ముద్దాయిలను పట్టుకుని వారిని విచారించామన్నారు. మండలానికి చెందిన నలుగురిపై కేసు నమోదు చేశామన్నారు. వారు చేసిన నేరం అంగీకారం కావడంతో వీరిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకుని ఆదివారం రిమాండ్కు పంపినట్లు తెలిపారు.

# ఘనంగా భగత్ సింగ్... 94వ వర్ధంతి

### విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశ స్ఫూర్తిని కొనసాగిస్తాం : భారత విద్యార్థి ఫెడరేషన్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బ్రిటిష్ బానిసత్వ సంకెళ్ల నుంచి భారత దేశ దాస్య శృంకలాలను తెంచడానికి 23ఏళ్ల వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని భారత విద్యార్థి ఫెడరేషన్ మండల అధ్యక్షులు నందు, కార్యదర్శి అరుణ్ రషీద్, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్ తెలిపారు . స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎస్ఎఫ్ఐ, సిపిఎం సంయుక్తంగా విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధన స్ఫూర్తిగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పరాయి పాలనలో నలుగుతున్న భారత ప్రజానీకానికి కూడు , గూడు, గుడ్డ, విద్య, వైద్యం, ఉపాధి కోసం, బానిసత్వ విముక్తి నుంచి సొంత పాలన కోసం బ్రిటిష్ వారిని దిక్కరించిన దీశాలి భగత్ సింగ్ అని కొనియాడారు. బ్రిటిష్ పార్లమెంట్ మీద బాంబుదాడి చేసి ఆ నేరాభియోగంతో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్లను 94 సంవత్సరాల క్రితం ఆగస్టు 23న ఉరి తీశారని, అయినా దేశం కోసం ప్రాణాలర్పించిన




భగత్ సింగ్ ప్రజలందరి మధ్య ఇప్పటికీ బతికే ఉన్నారని గుర్తు చేశారు. నేటి పరిస్థితులు కూడా నాటి బ్రిటిష్ పాలనను గుర్తు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టి ప్రజలను ఇంకా పేదరికంలోనే మగ్గే విధంగా పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేసినట్లు విమర్శించారు. విద్యను భారత దేశ ప్రజలకు అందకుండా పాతటి మనువాదాన్ని ప్రోత్సహించే కులవృత్తులని అంటగట్టాలని చూస్తున్నారని చెప్పారు. నేడు ప్రతి విద్యార్థి భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని, విద్యా వైద్యం, దేశ సంపద ప్రజలకు చెందే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆసిఫ్, సాయి, కిరణ్ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో ఆదివారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న కామ్రేడ్ భగత్ సింగ్ విగ్రహానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ పూలమాల వేసి నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ సామ్రాజ్యవాదం నశించాలి, ఇంక్విలాబ్ జిందాబాద్, భారత స్వాతంత్ర ఉద్యమంలో మరణించిన అసంఖ్య వీరులకు జోహార్లు, నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బి. సురేష్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి దేశానికి విముక్తి కలిగించడానికి చిన్న వయసులోనే వివిధ పుస్తకాలను అధ్యయనం చేసి తాను నమ్మిన ఆశయాల కోసం నిబద్ధతతో ఆచరించడం జరిగినది 1917లో రష్యా సోషలిస్టు విప్లవం విజయవంతం కావడంతో దాని ద్వారా స్ఫూర్తి పొందిన కామ్రేడ్ భగత్ సింగ్ భారత దేశంలో సాయుధ ఉద్యమం ద్వారా సోషలిస్ట్ విప్లవంను స్థాపించి సమసమాజ స్థాపన జరగాలని కలలు కనడం జరిగినది. దానికి అనుగుణంగానే 1919 ఏప్రిల్ 13వ తారీఖున అమృత్ సర్ లో ని జలియన్ వాలాబాగ్ లో బ్రిటిష్ పోలీస్ అధికారి డయ్యర్ జరిపిన పోలీస్ కాల్పుల్లో వందలాది మంది భారతీయ పౌరులు మరణించడం జరిగినది. ఈ సంఘటన భగత్ సింగ్ మనసును తీవ్రంగా కలిసి వేసినది ఢిల్లీలో ఫిరోజ్ షా కోటలో అజాద్ చంద్రశేఖర్, భగత్ సింగ్ ఇంకా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విప్లవకారులతో కలిసి హిందుస్థాన్




రిపబ్లిక్ ఆన్ ఆర్మీని స్థాపించడం జరిగినది. బ్రిటిష్ ప్రభుత్వం వీరి మీద అనేక కుట్ర కేసులను మోపి అక్రమంగా 1931 మార్చి 23 వ తారీఖున ముగ్గురిని ఉరి తీయడం జరిగిందన్నారు. నేడు పాలకవర్గ ప్రభుత్వాలు భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తామని తెలుపుతూనే ప్రాపంచికరణ, సామ్రాజ్యవాదుల విధానాలను అమలుపరుస్తూ భగత్ సింగ్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి హిందుత్వ ఫాసిస్ట్ విధానాలను అమలు పరుస్తూ దేశంలో మత ఘర్షణలను సృష్టిస్తూ విభజించు పాలించు సూత్రాన్ని అమలు పరచడం జరుగుతున్నది. దీనివలన దేశం పూర్తి వెనుకబడి తీవ్ర ఆర్థిక సంక్షోభంలోని పోతున్నది. కామ్రేడ్ భగత్ సింగ్ చూపిన మార్గంలో విద్యార్థులు, యువకులు పయనించినప్పుడే కామ్రేడ్ భగత్ సింగ్ కు నిజమైన నివాళులర్పించే వారం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, సత్తార్, రామాంజనేయులు, ఐఎఫ్టియు నాయకులు నారాయణ, షేక్షావలి భాషా, రామ్ దాస్, గోపి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బలిజ యువత కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చు

### రాయలసీమ మహాబలిజ సంఘం యువజన నాయకుడు రమేష్





**కనేకల్లు, మేజర్ న్యూస్ :** బలిజ యూత్ కలిసికట్టుగా ఉండాలని కలిసికట్టుగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చునని రాయలసీమ మహాబలిజ సంఘం యువజన అధ్యక్షుడు రమేష్ అన్నారు. రాయదుర్గం వాణి ప్రైవేట్ పాఠశాల నందు ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సభ్యులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీమ మహా బలిజ సంఘం యోజన అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ బలిజ కులస్తులు అన్ని రంగాలతో పాటు రాజకీయంలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ రోజుల్లో రాజకీయము విలువలు లేకుండా పోయిందని యువత రాజకీయాలకు వచ్చినప్పుడే రాష్ట్రము అభివృద్ధి పనులు నడుస్తుంది అన్నారు. మన కులస్తులంతా ఉరికొకరు సహాయము చేసుకుంటూ అభివృద్ధి చెందాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బలిజ కులస్తులకు ఏ అవసరమొచ్చినా రాయలసీమ మహాబలిజ సంఘం అండగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాల్లో యువత కక్షలు గలాట్లు, కొట్లాటకు పోకుండా తోటి కులస్తులతో అందరితోనూ కలిసికట్టుగా ఉంటూ బలిజ కులస్తులంటేనే నీతి నిజాయితీకి మంచికి మానవత్వానికి ఉండేవారు అనేలా మనం ఇరుగు పొరుగు వారితో ఉండాలి అన్నారు. అనంతరం రాయదుర్గం బలిజ సంఘం ఆధ్వర్యంలో రమేష్ కు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనేకల్ బలిజ సంఘం అధ్యక్షులు ముత్తం మురళి, గౌరవ అధ్యక్షులు రాఫా ప్రకాష్, ఉపాధ్యక్షులు నాగిరెడ్డిపల్లి ప్రసాద్, కోశాధికారి గుడి గుండ్ల గంగాధర, బలిజ సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, పవన్, పసుపులేటి రాజు, సత్యనారాయణ, నాగేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అన్ని విలువల బడులలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమాజ క్రాంతి చేరిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రుద్రంపల్లి, యనమలదొడ్డి, కృష్ణాపురం, బెస్తరపల్లి, కేం చంపల్లి, కుందుర్పి, అపిలేపల్లి, మందలపల్లి, బండమీదపల్లి, అల్లాపురం, మలయనూరు, మాయదార్లపల్లి, తమ్మయ్య దొడ్డి గ్రామాలలో విలువల బడులో విద్యార్థులు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విలువలు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలలో స్వాతంత్ర్యోద్యమం చర్చ వస్తే చాలా మంది పేర్లు గుర్తొస్తాయి. కానీ అతి చిన్న వయస్సులో (23 ఏళ్లు) ఉద్యమం బాటలో ఆంగ్లేయులకు తలొగ్గకుండా తన ప్రాణాలు సైతం పణంగా పెట్టిన ప్రత్యేక గుర్తింపుతో పోరాటం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల గూర్చి పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలువల బడుల ఉపాధ్యాయులు కావ్య, నాగరాజు, అనిత, గిరిప్రసాద్, లీలావతి, హనుమంతరాయుడు, మర్రి స్వామి, సౌమ్య, మంజునాథ్ పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక దళిత గిరిజన హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శాంతిరాం ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పట్టణ శివారు గుంతకల్ ప్రధాన రహదారి వద్ద ఆర్డిటి కార్యాలయంలో ఆదివారం దళిత గిరిజన హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ కృష్ణవేణి, వజ్రకరూర్ కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ ధనలక్ష్మి , వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్ అతిథులతో కలిసి ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య బృందం ప్రతినిధి సురేష్ బాబు పర్యవేక్షణలో జనరల్ మెడిసిన్ డాక్టర్ సైపుల్లా, ఈ ఎన్ టి డాక్టర్ రాఘవేంద్ర, ఆస్తమాలజిస్ట్ కె. బండయ్య,కె. భాస్కర్ బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఉచిత వైద్య శిబిరానికి దాదాపు 100 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారని, ఇందులో 21 మంది కంటి పరీక్షల శస్త్ర చికిత్స కోసం ఎంపికైనట్లు, వీరిని ఉచితంగా ఆపరేషన్ కోసం తరలించడానికి ఉచితంగా బస్సు ఏర్పాటు చేసినట్లు దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు నేను ఒక గోపాల్ తెలిపారు. వైద్య శిబిరానికి హాజరైన బాధితులకు కార్యనిర్వాహకులు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి నాయకులు సాకే రమేష్, లత్తవరం చంద్రశేఖర్, ఓంకార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెంజిమెన్, పాల్తూరు ఆనందరాజు, కోనాపురం ఎర్రిస్వామి, వెలుగొండ నాగరాజు, బసవరాజు, లక్ష్మన్న, పిసి ప్యాపిలి సి. చిరంజీవి, ఆమిద్యాల గణేష్, రాంపురం చెన్నప్ప, కౌకుంట్ల సురేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాట పటిమతో ఉద్యమిద్దాం

### విప్లవ వీరుడు భగత్ సింగ్ కు ఘన నివాళి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారత జాతీయ నవనిర్మాణం కోసం పోరాడుతూ, ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదాలను స్ఫూర్తిగా తీసుకొని, విప్లవ వీరులు భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు పోరాట పటిమ తో వారి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దామని స్థానిక యువనేత వేణు గౌడ్, ఏఐఎస్ఎఫ్ మాజీ ప్రతినిధి నిరంజన్ గౌడ్, రామస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పట్టణ యువజన సంఘం ఆధ్వర్యంలో విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, వారి సహాయకులకు పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువజన సంఘం ప్రతినిధులు ఈడిగ వేణు గౌడ్, నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ భారత మాతకు దాస్య విముక్తి కలిగించే పోరాటంలో తెల్లవాడి గుండెలను చీల్చి చెండాడిన వీర యోధులు భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు అని వారి ఆశయ సాధనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ తన 13 ఏళ్ల వయస్సులోనే సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు అని గుర్తు చేశారు. 1919 లో జరిగిన జలియన్ వాలాబాగ్ పోరాట స్ఫూర్తితో లాహోర్ లో నేషనల్ కాలేజీలో చేరినట్లు తెలిపారు. 23 ఏళ్ల వయసులో పెళ్లి చేసుకోను అని ఇంటిలో ఉత్తరం రాసి స్వాతంత్ర పోరాటంలో చేరి 1931 మార్చి 23 వ తేదీ దేశం కోసం ప్రాణ త్యాగం చేసి, ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎందరికోస్ఫూర్తిగా చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. స్త్రీ విముక్తి స్వేచ్ఛ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజనులు శివ, బండి వినోద్, వేల్పుల మురళి, తలారి వీరేష్, పుల్లయ్య, రాము, కరెంటు గోపాల్, భాస్కర్, మహేష్, బాబు, ప్రభాకర్, వేల్పుల వాసు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యపు విధులు.. నిరంతర వెలుగులు



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండల వ్యాప్తంగా కొన్ని పంచాయితీ అధికారుల పనితీరు ప్రజలకు విసుగు తెప్పిస్తోంది. విద్యుత్ దీపాల నిర్వహణలో అంతులేని నిర్లక్ష్యం ధనాపురం పలు గ్రామాల్లో వీధి దీపాలు రాత్రివంబళ్లు వెలుగుతున్నాయి. ధనాపురం బస్టాండ్ నుండి గ్రామంలో మొత్తం ఉన్న వీధి దీపాలు ఐదు రోజులుగా పగలు రాత్రి అనే తేడా లేకుండా వెలుగుతున్నాయి. దీంతో విద్యుత్తు వృథా అవుతోంది. విద్యుత్తు పంచాయితీ అధికారులు సర్పంచ్ నిర్లక్ష్యానికి ఇది దర్పణం పడుతోంది. మరి ముఖ్యంగా పరిగి మండలంలో కొంతమంది పంచాయతీ కార్యదర్శులు విధులు సరిగా నిర్వహించడం మర్చిపోయారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు పారిశుద్ధ్యం పైప్ లైన్ లీకేజీలు వందశాతనికి ముపై శాతం పనులు చేపిస్తూ మిగిలిన పనులు అక్కడే ఉండిపోతున్నాయి పంచాయితీలకు సంబంధించిన మరికొన్ని విషయాలలో పూర్తిగా బాధ్యతలు విస్మరించారని మండిపడుతున్నారు. ఉన్నత అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయితీ కార్యదర్శుల పైన ఎక్కడికక్కడే గ్రామంలో నిలిచిపోయిన సమస్యలు పరిష్కరించే దిశగా కఠిన చర్యలు తీసుకోవాలిసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## పుణ్య ప్రాప్తికి మార్గం రంజాన్




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసం పుణ్య ప్రాప్తికి మార్గమని పలువురు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అనంతపురం నగరంలోని పాత ఊరు గుత్తి రోడ్డు వద్ద అల్ అమీన్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రషీద్ అహ్మద్ మెమోరియల్ ట్రస్ట్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా నిరుపేదలకు రేషన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. తొలుత ఖుర్రాన్ పఠనం తో కార్యక్రమం ప్రారంభమైంది. ట్రస్ట్ ప్రతినిధులు ముర్షిదా బేగం, అర్షద్ ,ఆద, బాబా, ఖమర్ తాజ్ తదితరులు 1000మందికి రంజాన్ తోఫా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి ముర్షిదా బేగం మాట్లాడుతూ ముస్లింలకు పవిత్రమైన పండుగలు రంజాన్ మాసం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిందని అలాగే పేదల ఆకలి తీర్చడానికి ఈ పండుగ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా రంజాన్ మాసంలో పేద కుటుంబాలకు చేతనిచ్చి పండుగను ఇతరులతో సమానంగా ధనిక ,పేద అనే భేదాలు లేకుండా సంతోషంగా పండుగను నిర్వహించుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ శాంతి కొరకు ముస్లిం మత పెద్దలు ప్రత్యేక దువా ప్రార్థనలు చేశారు. హఫీజ్ ,ఇమ్రాన్ ,జబ్బర్, ఇలియాస్ ట్రస్ట్ సభ్యులు అంజుమ్, కలిమ్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరి బడిని కాపాడుకుందాం : యుటిఎఫ్..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : ప్రభుత్వ బడిని రక్షించుకోవలసిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు సమాజం ప్రభుత్వం కూడా తీసుకోవాలని ఆదివారం స్థానిక యుటిఎఫ్ ఆఫీసు లో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం లో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో జీవో నెంబర్ 117 రద్దు చేసి మరో జీవో తేవడం కోసం చేస్తున్న కసరత్తులో విద్యారంగ సంస్కరణలు అమలు చేస్తుందని తెలిపారు. ఈ విద్యారంగ సంస్కరణల వల్ల 1,2 తరగతులు మాత్రమే ఉన్న ఫౌండేషన్ పాఠశాలలు 20వేలకు పైగా పెరుగుతాయని తెలిపారు. భవిష్యత్తులో ఈ పాఠశాలలు మూసివేతకు గురి అవుతాయని చెప్పారు. ప్రాథమికోన్నత పాఠశాలల వ్యవస్థను రద్దు చేసే దిశగా విద్యారంగ సంస్కరణలు ఉన్నాయని దీనివల్ల బాలికలు విద్యకు దూరమవుతారని తెలిపారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల పేరుతో మిగిలిన ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5 తరగతులను మ్యాప్ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ద్వారా బలవంతంగా తీర్మానాలు చేయించడం సరికాదని మోడల్ పాఠశాలలంటే 5 గదులు ఐదుగురు ఉపాధ్యాయులను మాత్రమే కాదని అన్ని హంగులతో పాఠశాలలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలలో సమాంతర మీడియం కొనసాగించాలని ప్లస్ టు పాఠశాలలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు ప్రధాన కార్యదర్శి లింగమయ్య గౌరవాధ్యక్షులు రమణయ్య సహాధ్యక్షులు రామప్ప సరళ జిల్లా కార్యదర్శులు సంజీవ్ కుమార్ శేఖర్ సుబ్బరాయుడు ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, సమానత్వం భగత్ సింగ్ ఆశయం

### – నిరంతర పోరాట స్ఫూర్తి భగత్ సింగ్ : సిపిఎం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ,రాజగురు ,సుఖదేవ్ 94 వ వర్ధంతి సభలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈరోజు జరిగిన సభలలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వీరభద్రయ్య, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రాజమోహన్, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచిన యువ కెరటం భగత్ సింగ్ అని ఈ పేరు వింటే చాలు భారతీయుల నరాల్లో నెత్తురు ఉడుకుతుందని ,గర్వంతో ఉప్పొంగుతుందని , ఆయన ఆలోచనలు ,ఆశయాలు ఆవేశం ఎంతో మంది యువతకు స్ఫూర్తిదాయకమని, గొప్ప విప్లవకారుడుగా స్వాతంత్ర సమరయోధులుగా చరిత్రలో నిలిచిపోయిన ధీరుడు భగత్ సింగ్ అని తెలిపారు .భారతదేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే తమ ప్రాణాలను తునఃప్రాయంగా భావించి ఉరికంభమెక్కిన అమరులు మరణించి ఇప్పటికి 94 సంవత్సరాలు అవుతున్న భారత ప్రజల గుండెల్లో వారి స్థానం చెక్కు చెదరలేదని తెలిపారు. వారు ఏ ఆశయాల కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారు ఇప్పుడు మనల్ని పరిపాలిస్తున్న పాలకులు వారి ఆశయాలకు పూర్తిగా వ్యతిరేకంగా పరిపాలిస్తున్నారని తెలిపారు. వారు ఈ దేశంలో సమానత్వం, స్వేచ్ఛ, మత విద్వేషాలకు తావులేకుండా ,సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఉండాలని ఆశించారని కానీ ఇప్పుడు పరిపాలిస్తున్న వారు స్వాతంత్ర పోరాటంలో ఏ మాత్రం పాత్ర లేదని , వీరు అసలు స్వతంత్ర పోరాటంలోనే పాల్గొనలేదని తెలిపారు. వారికి నివాళి అర్పించడం అంటే దేశ సంపద కొద్ది మంది కార్పొరేటర్ల కు చెందకుండా ఉండాలని, అంటరానితనం నశించాలని, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధర ఉండాలని, మహిళలకు సమానత్వం ఉండాలని అప్పుడే వారి ఆశయాలను సాధించిన వారమవుతామని తెలిపారు. మల్లు స్వరాజ్యం కాలనీ ,ప్రజాశక్తి కాలనీ, శ్రీశ్రీ నగర్ ,మహదేవ్ నగర్, సీతారాం ఏచూరి నగర్, శాంతి నగర్, ఇందిరా నగర్, నీలిమ టాకీస్, తపోవనం, రుద్రంపేట, మున్సిపాలిటీ ఆరు సర్కిలలో, హమాలి ఆఫీసు ,భగత్ సింగ్ ఆటో డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ దగ్గర, రెండవ రోడ్డు స్టడీ సర్కిల్ పార్కులో, రెండవ రోడ్డు లోని టెంపో ట్రావెలర్ తుఫాన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ముత్తుజ, వెంకటనారాయణ, రామాంజి మన్నేల నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, మసూద్, వలీ ,ఇర్ఫాన్, గోపాల్ నగర కమిటీ సభ్యులు ఎన్టీఆర్ సీన, బుల్లె రాజు, గఫూర్, వెంకటేష్, జీవ లక్ష్మీనారాయణ, ఎర్రి స్వామి, లక్ష్మీనరసమ్మ, ఏటీఎం నాగరాజు, లతీఫ్, ప్రసాద్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నూరుల్లా నగర నాయకులు చాంద్, రామంజీ ,ఇస్మాయిల్ ,నరేష్ శేఖర్, ఆదిరెడ్డి, నాగరాజు,అజాం, ఆది ,రామలింగారెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీలేని పోరాటయోధుడు భగత్ సింగ్

### – నా జీవితం కన్నా దేశమే గొప్పది



పరిగి మేజర్ న్యూస్:ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ అనాడు చేసిన తిరుగుబాటు యావద్దేశాన్ని వారి వైపు తలతిప్పి చూసేలా చేసింది. భారతమాత విముక్తి కోసం ఆ యువకులు ముగ్గురూ ఉరికొయ్యల్ని ముద్దాడారు.ఉరి తీసే సమయంలో కూడా దేశభక్తిని చాటుకున్న స్వతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్, ఆయన ఆశయాలను నేటి యువత కొనసాగించాలని విశ్రాంత ఏపీఆర్జేసీ విశ్రాంత ప్రిన్సిపాల్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజషన్, ఆల్ ఇండియా డెమోక్రటిక్ యూత్ ఆర్గనైజషన్, అఖిల భారత మహిళా సాంస్కృతిక సంఘం,) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పరిగి మండలం కొడిగేనహళ్లిలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ కుమార్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమం వైపు ఆసక్తి ఉండేదని ప్రజల ఎదుర్కొంటున్న నాటి సమస్యలు పోవాలంటే బ్రిటిష్ వాళ్ళను రాజీలేని పోరాటం మార్గంలోనే పోరాడాడని నేటి యువత, విద్యార్థులు, ప్రజలు భగత్ సింగ్ గురించి తెలుసుకోవాలని, ఆశయాలను కొనసాగించాలని తెలిపారు.కార్యక్రమంలో ఏఐడివైఓ నాయకులు రంగనాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ గొప్ప స్వాతంత్ర సమరయోధుడని, నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నాడని, భగత్ సింగ్ సమస్యలు లేని సమాజంను కోరుకున్నాడని. అయితే నేటికీ భగత్ సింగ్ కలలు గన్న స్వాతంత్ర రాలేదని సమాజం లో విద్యార్థుల సమస్యలు, నిరుద్యోగం, మహిళల మీద దాడులు, అవినీతి, పేదరికం లాంటి సమస్యలు పెరుగుతున్నాయి కానీ తగ్గడం లేదని అందువలన విద్యార్థులు, యువత, ప్రజలందరూ భగత్ సింగ్ స్ఫూర్తితో సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏఐడీఎస్ఓ జిల్లా నాయకురాలు పూజిత మాట్లాడుతూ నేటి పుస్తకాలలో ఇలాంటి గొప్ప వ్యక్తుల యొక్క జీవిత చరిత్ర లు లేకుండా చేస్తున్నారని, యువత, విద్యార్థులు సినిమా హీరోలను కాకుండా ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోక్ష, శాలిని, పావని, రవీంద్ర, సంజీవరాయప్ప, తులసి, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 25న ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా... సిపిఎం




కదిరి, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి జి ఎల్ నరసిం హులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడ్కో ఇళ్ల పథకాన్ని గత తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీ పేరుతో పేదలకు ఇల్లు కేటాయిస్తామని టిడ్కో నిర్మాణాలను ఆపేసింద న్నారు. ఇప్పుడు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 9 నెలలు పూర్తి అవుతున్న టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయలు పెట్టి నిర్మించిన టీడ్కో ఇళ్ళ ప్రాంతాలలో కంపచెట్లు పేరుకుపోయి అడవిని తలపిస్తున్నాయన్నారు. ఇళ్లు అప్పగించ కుండానే ఇంటి మీద అప్పు చెల్లించాలని బ్యాంకులు లబ్ధిదారుల వెంట పడుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో టీడ్కో ఇళ్ల నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వం టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిం చాలనీ లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి ఇళ్లను స్వాధీనం చేసుకునే కార్యక్రమానికి పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్మోహన్, జగన్మోహన్, ముస్తాక్, అంజి, బాబ్జాన్, రామసి నాయక్, ఉదయ్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# వికలాంగత్వం ఉన్న ప్రతి వికలాంగులకి యూడిఐడి కార్డు తప్పనిసరి

## – ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, ఉమ్మడి అనంతపురం జిల్లా కో–ఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : యు డి ఐ డి కార్డుఅనేది వికలాంగుల పిడబ్ల్యుడి కోసం భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక ప్రత్యేక గుర్తింపు కార్డు, ఇది వికలాంగుల డేటాబేస్ ని రూపొందించడానికి ఉపయోగపడుతుంది. ఈ కార్డు ద్వారా వికలాంగులు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు వీలు కలుగుతుంది

**యూడిఐడి కార్డు గురించి మరిన్ని ప్రయోజనాలు**

వికలాంగుల కోసం వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు ఇది ఒక గుర్తింపు పత్రం. వికలాంగులకు సంబంధించిన అన్ని అవసరమైన వివరాలు ఈ కార్డులో ఉంటాయి. ఇది భవిష్యత్తులో వివిధ ప్రయోజనాలను పొందేందుకు అవసరమైన ధృవీకరణ, గుర్తింపు పత్రం అవుతుంది.

**యూడిఐడి కార్డును ఎలా దరఖాస్తు చేసుకోవాలి:**

యూడిఐడి పోర్టల్ లో నమోదు చేసుకోవాలి. రిజిస్టర్ చేసుకున్న తర్వాత, లాగిన్ పూర్తయిన తర్వాత, వారు వికలాంగుల సర్టిఫికేట్ , యు డి ఐ డి కార్డు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగలరు. దరఖాస్తు చేసుకున్న స్థితిని కూడా ట్రాక్ చేసుకోవచ్చు.

కేంద్ర ప్రభుత్వం కొన్ని లక్ష్యాల సాకారం కోసం యూడీఐడీ ప్రాజెక్ట్‌ను తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా వికలాంగుల డేటా ఆన్‌లైన్ లభ్యత కోసం కేంద్రీకృత వెబ్ అప్లికేషన్. వైకల్య ధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు ఫారమ్‌ను ఆన్‌లైన్‌లో నింపడం. అలాగే ఆన్‌లైన్‌లోనే సమర్పించడం. ఆసుపత్రుల ద్వారా వైకల్యం శాతాన్ని లెక్కించే ప్రక్రియను వేగంగా ట్రాక్ చేయడం. వికలాంగుల గురించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, అలాగే అప్‌డేట్ చేయడం. గ్రామం, బ్లాక్, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి నుంచి అన్ని స్థాయిలలో లబ్ధిదారుల ఆర్థిక పురోగతిని ట్రాక్ చేయడానికి ఇది సహాయపడుతుంది. వీటిని అప్లై చేయటానికి దగ్గరలో ఉన్న మీసేవకి గాని మీ లాప్టాప్ లేదా కంప్యూటర్ లో %బుఅఱుఅ% పోర్టల్ లోకి వెళ్లి అప్లై చేసుకోవచ్చు. అప్లై చేసుకోవడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. మీకు అప్లై చేసుకోవడానికి వీలు కాకపోతే మీ యొక్క సదరం, ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్, మెయిల్ ఐడి మరియు ఒక వైట్ పేపర్ లో ఫోటో తో పాటు కింద సంతకం చేసి జేపీజీ లో కాని పిడిఎఫ్ లో కాని 8977770478 ఈ నెంబర్ కి వాట్సాప్ చేస్తే ఫ్రీగా అప్లై చేయబడును. సదరం సర్టిఫికెట్ కలిగిన ప్రతి ఒక్క దివ్యాంగులు ఉపయోగించుకోవచ్చు.

# గాలి వానకు నేలకూలిన రైతన్న ఆశలు

## – రెండు ఎకరాలలోని అరటి తోట నేలమట్టం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అనుకోని ఉపద్రవంలా శనివారం సాయంత్రం సంభవించిన ఈదురు గాలులకు వాన తోడు కావడంతో మండల పరిధిలోని ఇందు కూరు గ్రామానికి చెందిన గడ్డం లోక్ నాథ్ రెడ్డి అనే రైతుకు చెందిన అరటి తోట క్షణాలలో నేలపాలు కావడం జరిగింది. ఈ సంఘటన లో ఐదు లక్షల వరకు పంట నష్టం సంభవించింది. బాధిత రైతులు లోకనాథ్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తనకు గల ఐదు ఎకరాల లో ఎకరాకు లక్ష రూపాయల మేరకు అప్పు చేసి పంట సాగు చేయడం జరిగిందని, పంట దిగుబడి సమృద్ధిగా రాగా చేసిన అప్పులు తీరుతాయన్న ఆశపడుతుండగా, ఒక్కసారిగా వీచిన ఈదురు గాలులకు క్షణాలలో రెండు ఎకరాల లోని అరటి పంట నేల కూలిందన్నారు. చేసిన అప్పులు తీరుతా యని ఆశపడగా పంట నష్టం వలన మరింత అప్పుల భారం పెరిగిందని వాపోయారు. ప్రస్తుతం మార్కెట్లో అరటి సుమారు 20వేల ధర పలుకుతుందని, రెండు ఎకరాల్లో అరటి నేలకూ ల డంతో ఐదు లక్షల వరకు నష్టం సంభవించిందన్నారు. అనుకోని ఉపద్రవంలా సంభవించిన ప్రకృతి ప్రకోపానికి నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# బావపై బావమరిది దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఎన్ఆర్ కాలనీలో బావ పై బావమరిది దాడి చేసి గాయపరిచిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితుడు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్ ఆర్ కాలనీకి చెందిన సురేష్ అనే వ్యక్తి పై అతని బావమరిది హరి రాయితో దాడి చేసే గాయపరిచినట్లు బాధితుడు తెలిపాడు. తాను 30000 అప్పు చేశానని వాటికి సంబంధించి డబ్బులు తిరిగి చెల్లించినానని చెప్పాడు. అయితే తాను ఇంకా బకాయి ఉన్నానని తన దగ్గర ఉన్న సెల్ ఫోన్ తో పాటు తనపై దాడికి దిగినట్లు బాధితుడు తెలిపారు. తీవ్రంగా గాయపడిన అతన్ని అనంతపురం ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దేశవ్యాప్తంగా పెరుగుతున్న టిబి వ్యాధిగ్రస్తులు

## – కలిసికట్టుగా క్షయ వ్యాధిని అడ్డుకుందాం – మార్చి 24న అంతర్జాతీయ టిబి దినోత్సవం

## – డాక్టర్. యశో వర్ధన్ మంగిశెట్టి కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ , అలెర్జీ స్పెషలిస్ట్ కిమ్స్ సవీర, అనంతపురం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : క్షయవ్యాధి (టిబి) ఊపిరితిత్తులను ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధి. ఇది క్షయవ్యాధితో ఉన్న వ్యక్తి దగ్గినా, తుమ్మినా గాలిమార్గం ద్వారా వ్యాపిస్తుంది. అయితే ఈ టిబి వ్యాధి నివారించదగినది మరియు నయం చేయదగినదైనా, ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది దీని వల్ల బాధపడుతున్నారు. భారత్‌లో టిబి కేసుల సంఖ్య అధికంగా ఉండటంతో ఇది ఒక ప్రధాన ఆరోగ్య సమస్యగా మారింది. ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ టిబి దినోత్సవం నిర్వహిస్తాం. 2025 థీమ్ – “అవును! మేము క్షయవ్యాధిని అంతం చేయగలం: నిశ్చయం, పెట్టుబడి, అందుబాటు”. దీని అర్థం, మనమందరం క్షయవ్యాధి నిర్మూలన కోసం కృషి చేయాలి, మెరుగైన చికిత్స కోసం పెట్టుబడులు పెట్టాలి, అవసరమైన వారికి సహాయం అందించాలి.క్షయవ్యాధి ఎలా వ్యాపిస్తుంది? టిబి ఒక బాక్టీరియా వల్ల కలిగే వ్యాధి, ఇది గాలిమార్గం ద్వారా వ్యాపిస్తుంది. ఇది చేతుల ద్వారా లేదా భోజనం పంచుకోవడం ద్వారా వ్యాపించదు.

**క్షయవ్యాధి లక్షణాలు**

రెండు వారాల కంటే ఎక్కువకాలం కొనసాగే దగ్గు, జ్వరం, రాత్రి పూట ఎక్కువగా చెమటలు, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, నలత, అలసట, మీరు లేదా మీకు తెలిసినవారిలో ఈ లక్షణాలు



ఉంటే, వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి.టిబి నిర్మూలనలో అందరి పాత్ర టిబి పూర్తిగా అంతం చేయాలంటే అందరూ కలిసి పనిచేయాలి. ప్రభుత్వాలు, వైద్యులు, సామాన్య ప్రజలు కలిసి దీని నిర్మూలనకు కృషి చేయాలి. టిబి ఉన్నవారు తప్పనిసరిగా పూర్తిగా మందులు వాడాలి., లక్షణాలు ఉన్నవారు వెంటనే పరీక్ష చేయించుకోవాలి. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటిని కప్పుకోవాలి, శుభ్రత పాటించాలి. టిబిని పూర్తిగా నిర్మూలించాలంటే ఆసుపత్రులు, మందులు, అవగాహన కార్యక్రమాలలో మరింత పెట్టుబడి అవసరం. ముఖ్యంగా పేద మరియు గ్రామీణ ప్రాంతాల్లో చికిత్స అందుబాటులోకి రావాలి. టిబి చికిత్స అందరికీ టిబి నయం అయ్యే వ్యాధే అయినప్పటికీ, చాలామంది చికిత్సను మధ్యలోనే ఆపేస్తారు. ఇది వ్యాధిని మరింత ప్రమాదకరంగా మారుస్తుంది. టిబిచికిత్సను పూర్తిగా పూర్తి చేయాలి, మధ్యలో ఆపకూడదు. త్వరిత నిర్ధారణ , చికిత్స ప్రాణాలను కాపాడుతుంది! ప్రభుత్వ కేంద్రాల్లో ఉచితంగా టిబి పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయి.

# ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి

## – డిఎమ్‌హెచ్ఓ డాక్టర్ ఈబి దేవి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పై మెగా ర్యాలీ సోమవారం ఉదయం 7.30ని అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ0 నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ వారు జెండా ఊపి ప్రారంభిస్తారని డి. ఎమ్. హెచ్. ఓ డాక్టర్ ఇ బి దేవి మరియు జిల్లా అదనపు డి. ఎమ్. హెచ్. ఓ, టి. బి. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అనుపమ జెమ్స్ ఒక ప్రకటన లో తెలిపారు.

ప్రతీ సంవత్సరము మార్చి 24వ తేది ని ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవముగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరము టి. బి. దినోత్సవం యొక్క అంశం “అవును టి. బి. ని అంతం చేయగలం అంకితం, పెట్టుబడి, అందించు సేవలతో “.ఈ భారీ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి బయలుదేరి సప్తగిరి సర్కిల్ న



వరకూ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అనంతరం ఇండియన్ మెడికల్ హాల్ నందు సమావేశం నిర్వహించడము జరుగుతుంది. ఈ సంవత్సర కాలం లో టి. బి. వ్యాధి నివారణ కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి మరియు టి. బి. ముక్తి భారత కార్యక్రమం లో ఎంపికైన పంచాయతీలకు అవార్డ్స్ ప్రధానం చేయడం జరుగుతుంది అన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, స్వచంద సేవా సంస్థలు, పాత్రికేయులు పాల్గొని విజయంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు

# అమెరికాలో మెడికల్ సీటు సాధించిన నగరం విద్యార్థిని



అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ : అనంతపురం నగరానికి చెందిన చుండూరు లోహితాస్య ప్రతిష్ఠాత్మక ఓక్లహామా విశ్వవిద్యాలయం లో ఎండీ ఇంటర్నల్ మెడిసిన్ విభాగం లో పీజీ సీటు సాధించారు.ఇటీవల విడుదలచేసిన ఫలితాలలో ఆమె ప్రతిభ చాటారు.వివిధ దశలలో నిర్వహించే మెడికల్ లైసెన్సింగ్ ప్రవేశ పరీక్షలు, ఇంటర్వ్యూ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మొదటి ప్రయత్నం లో సీటు సాధించింది.నెలకు ఐదు లక్షలు రూపాయల స్కాలర్షిప్ కూడా ఆమెకు అందించనున్నారు. ఆమె అమెరికాలో మెడికల్ సీటు సాధించిన లోహితాస్య కు తల్లిదండ్రులు డాక్టర్ సుబ్రహ్మణ్యం అసిస్టెంట్ డైరెక్టర్, పశు సంవర్ధక శాఖ అనంతపురం.వెంకటనారాయణమ్మ జిల్లా రెవెన్యూ అధికారి కర్నూల్ స్వీట్లు తినిపించి, విద్యార్థిని ఆశీర్వదించి ఆనందాన్ని వ్యక్తం చేసారు .

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని కురుగుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తలుపులు కు చెందిన సుబ్బరాయుడు అనే వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి తలుపులు గ్రామానికి చెందిన సుబ్బరాయుడు తన కుమారుడు ఓబులపతి తో కలిసి అనంతపురంకు ద్విచక్ర వాహనం లో అనంతపురం కు వస్తుండగా కురుగుంట వద్ద రోడ్డు ఎక్కేందుకు వస్తున్న మరో ద్విచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు అవడంతో అతనిని అనంతపురం ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆటోనగర్‌ను ఐలాకు బదలాయిస్తూ ఉత్తర్వులు

## – ఆటోనగర్ అసోసియేషన్ హర్షం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ బాలకృష్ణ ఆటోనగర్ ను జీవో నెం. 41 రూపొందిస్తూ ఐలా పరిధిలోకి ఆటోనగర్ ని తీసుకొచ్చినందుకు ఆటోనగర్ అసోషియేషన్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవి అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా ఆటోనగర్ వాసులు వారి ఇప్పటికే కేటాయించిన స్థలాల రిజిస్ట్రేషన్ వంటి వాటికోసం ఎక్కడ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు ఐలా చేసిన వల్ల సమస్యలు పరిష్కారం అవుతాయని రిజిస్ట్రేషన్లు ఇతరత్ర అంశాలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యద ర్శులు అంజాద్, కురువ మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు అమర్ నాథ్, అదిల్ అజ్మతుల్లా డైమండ్ బాబా ఆమెన్ ముస్తఫా, ఫాజిల్, తదితరులు పాల్గొన్నారు.






## రాజీలేని స్వాతంత్ర పోరాట యోధుడు అమరవీరుడు భగత్ సింగ్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాజీలేని స్వాతంత్ర్య పోరాట యోధుడు, అమరవీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా (ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్)లి ఆల్ ఇండియా మహిళా సాంస్కృతిక సంఘం) ఆధ్వర్యంలో అనంతపురం ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న భగత్ సింగ్ విగ్రహం వద్ద 94వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా రాష్ట్ర కార్యదర్శి ఇ. మహేష్ భగత్ సింగ్ విగ్రహానికి పుష్పాంజలి అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఐడీఎస్ఓ జిల్లా ఇంచార్జ్ సురేష్, ఏఐఎంఎస్ఎస్ నగర కార్యదర్శి పద్మ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భగత్ సింగ్ కలలుకన్న దోపిడీ లేని సమజం ఇంకా రాలేదన్నారు . భగత్ సింగ్ పోరాట స్పూర్తితో విద్యార్థులు, యువకులు, ప్రజలు అందరూ ముందుకు వచ్చి ఐక్యంగా ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐడీఎస్ఓ అనంతపురం జిల్లా నాయకులు ఎం.మహేష్ బాబు, మహమ్మద్, నగర కమిటీ అధ్యక్షులు చరణ్ , నగర సభ్యులు చంద్రిమ, భవ్య, రుద్రేశ్, శ్రావణి, కార్తీక్ పాల్గొన్నారు. ఏఐఎంఎస్ ఎస్ నాయకులు గౌతమి, ప్రసూన, దీప, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ త్యాగం - విద్యార్థులకు మార్గదర్శకం

### - 94వ వర్ధంతిని పురస్కరించుకుని ఘన నివాళి



రాయదుర్గం, మేజర్ న్యూస్: భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన విప్లవ యోధుడు భగత్ సింగ్ త్యాగం విద్యార్థులకు మార్గదర్శకం కావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ అన్నారు. భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని బీసీ హాస్టల్ లో ఆదివారం చిత్రపటానిని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ ఆలోచనలు, విప్లవభావజాలం ఈ సమాజానికి, నేటి యువతరానికి ఎంతో దోహద పడుతుందని తెలిపారు. అతడి త్యాగం కేవలం బ్రిటీష్ పాలన నుండి విముక్తి మాత్రమే కోరలేదన్నారు. అతడు సామాజిక విప్లవాన్ని కోరుకున్నాడని కొనియాడారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ద్వారా సమాజంలో ఉన్న అన్ని రకాల అన్యాయాలను తుడిచిపెట్టాలని కోరుకున్న మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ విద్యార్థులు గౌతమ్, వంశీ, వలి, అరవింద్, మహబూబ్ భాష, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోనగర్‌లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు



హిందూపురం మేజర్ న్యూస్:- డి.ఎస్.పి కెవి మహేష్ పర్యవేక్షణ లో మున్సిపల్ పరిధి లోని ఆటోనగర్ కాలనీ లో సీఐ లు కరీం, జనార్ధన్ ,ఎస్పై ,స్పెషల్ పార్టీ పోలీసులు , సిబ్బంది ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల ఇళ్ల తో పాటు రౌడీ షీటర్ లు,ట్రబుల్ మాంగర్స్ ఇళ్లను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా అక్రమం మదం అమ్మే నివాసాలను తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో బెంగళూరు విస్కీ 45, ఓల్డ్ అడ్మిరల్ 19 బాటిల్ ను సీజ్ చేశారు. వాటితో పాటు లైసెన్సు లేని మూడు ఆటోలు 12 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అనంతరంఅనుమాన స్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. రోడ్ సేఫ్టీ సైబర్ క్రైమ్ , శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని , జీవితాలు నాశనం చేసుకోవద్దని ప్రజలకు సి ఐ లు సూచించారు.

# 27 న ఇస్కాన్ దేవాలయం భూమిపూజ

హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని హిందూపురం ప్రెస్ క్లబ్లో ఇస్కాన్ ధార్మిక సంస్థ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఇస్కాన్ టెంపుల్ అనంతపురం జిల్లా అధ్యక్షులు భక్తవృంద దాస్ మాట్లాడుతూ ఈనెల 27 న హిందూపురంలో మొట్ట మొదటి శ్రీకృష్ణ దేవాలయం నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారని వెల్లడించారు.వేలాది మంది భక్తులు ఆలయ నిర్మాణ భూమి పూజలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ ఆలయ నిర్మాణం జ్ఞాన సమపార్జన కోసం, ఆధ్యాత్మిక జ్ఞానం, మనిషిలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం వైపు నడిపించే మార్గమవుతుందన్నారు. ఈ భూమి పూజ సందర్భంగా వాస్తు మండల పూజ, భూ వరాహ హెూమము నిర్వహించబడును




కావున హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్తు చారు కీర్తి, ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధులు గోవింద్ చరణ్ దాస్, వెంకటేష్ బాబు,ఏ.వి. నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మర్రిమకులపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు ప్రశంసలు

తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమర్రి మండలం లోని మర్రిమకులపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు ప్రశంసలు . ఫిబ్రవరి 28 వ తేదీన జాతీయ నాన్యత హామీ ప్రమాణాలు సంబందించిన టీమ్ వార్చ్యువల్ గా మీటింగ్ చిన్నచిగుళ్లరేవు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ని తనిఖీ చేశారు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ యందు రికార్డ్స్ వెరిఫై , అందులో నిర్వహించు 14 రకాల వైద్య పరీకక్షలు మరియూ 105 రకాల మందులు వారండిచే వ్యాధినిరోధక టీకాలు గర్భవతులకు అందించు సేవలు బీపీ షుగర్ పరీక్షలు మరియు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు టీబీ లెప్రసీ వంటి. వ్యాధులు పైన అవగహన ప్రజలకి ఇచ్చే సర్వీసుల పైన మెడికల్ సిబ్బంది కి ఉన్న అవగాహనా వీటన్నిటిని పరిశీలించి మార్చి 23 న వారు సర్టిఫికెట్ 92.12 % ఇచ్చారు. ఇలా సర్టిఫై చేయడంవల్ల ఇంకా అభివృద్ధి చేయడానికి నేషనల్ హెల్త్ మిషన్ వాళ్ళ సహాయ సహకారాలు అందుతాయని నేషనల్ హెల్త్ మిషన్ టీమ్ వాళ్ళు తెలిపారు. ఈ ప్రోగ్రాము డాక్టర్ హరిత డాక్టర్ గోవర్ధన్ నాయిడు , నేషనల్ హెల్త్ మిషన్ టీమ్ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 23న చిన్నచిగుళ్లరేవు ఆయుష్మాన్ ఆరోగ్యమం దిర్ నందు




జరిగినది. ఇందులో పాల్గొన్నవారు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి. రేణుక , సౌధామిని హెల్త్ సూపెరవైజర్ రాంకుమార్ హెల్త్ అసిస్టెంట్ హర్షవర్ధన్ . ఆశ విజయలక్ష్మి రజిత పాల్గొన్నారు ఇంతకుముందు అగ్రహారం 90. 15% కునుకుంట్ల 87.12% ఇప్పుడు మర్రిమాకులపల్లి ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ కి 92.12% రావడం పట్ల వరుసగా మూడోసారి సర్టిఫికెట్ రావడం పట్ల సిబ్బందికి డాక్టర్లు కృత్జతలు తెలిపారు. ప్రజలకి మరింత చేరువ కావాలని సిబ్బందికి తెలియచేశారు.

## భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాం

### - విద్యార్థి సంఘం నాయకులు

హిందూపురం మేజర్ న్యూస్:- భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా స్థానిక పట్టణంలో ఆదివారం భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం విద్యార్థి సంఘం నాయకులు బాబావలి మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు. అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు.నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు.యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనది అని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి



వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జై చంద్ర ,అజయ్, మహేష్, నాగేంద్ర ,మంజునాథ్, దిలీప్, సురేష్ తదితరుల పాల్గొన్నారు.

## సరస్వతి విద్యా మందిరం 20వ వార్షికోత్సవం

**హిందూపురం మేజర్ న్యూస్:** రూరల్ మండల పరిధిలో సంతేబిదనూరు గ్రామంలో ఆదివారం సరస్వతీ విద్యా మందిరము పాఠశాల 20వ వార్షికోత్సవము నిర్వహించడం జరిగినది. ఇందులో శ్రీ సరస్వతీ విద్యా మందిరం జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ ,పాఠశాల అధ్యక్షులు పాదాచార్, కార్యదర్శి అశ్వత్థనారాయణ, ఆనంద్, ప్రదీప్ శాస్త్రి,తిప్పన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంకుల కేంద్ర ప్రముఖ్ బి.వెంకట రాములు పాల్గొని ధ్వజావిష్కరణ చేశారు. ప్రధాన వక్తగా విచ్చేసిన బి.నారాయణ శ్రీ సరస్వతీ విద్యా మందిరం అనంతపురం సమితి ఉపాధ్యక్షులు పాల్గొని విచ్చేసిన తల్లిదండ్రులకు సందేశం ఇచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసం శారీరక వికాసం పెంపొందే విధంగా విద్యార్థులను తయారు చేయాలి. విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించాలని తెలియజేశారు. జి.వి.రాధాకృష్ణ వార్షికోత్సవం సందర్భంగా



ఆచార్యులు అందరికీ పురస్కారములు అందజేశారు. విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు పోషకులను మనస్సులను రంజింపచేశాయి.అని పాఠశాల ప్రదానాచార్యులు వి. కమలా కాంత్ తెలియచేసారు.

# నోబెల్ టీచర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక

## – అభినందనలు తెలిపిన నాయకులు శివశంకర్



తనకల్లు, మేజర్ న్యూస్ : నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గా అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీనివాస్ రాజు ను రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. గతంలో పనిచేసిన నడిపినేని వెంకట్రావు వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా సమ ర్పించడం జరిగింది. అడహాక్ కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర అధ్యక్షునిగా శ్రీనివా సరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడికి జిల్లా అధ్యక్షుడు శివశంకర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# దుండగులను కఠినంగా శిక్షించాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాదరక్షకులు దండ వేయడాన్ని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనకు పాల్పడిన దుండగులను ప్రభుత్వం , పోలీస్ అధికారులు కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# తెదేపాలో చేరిన పలువురు వైసీపీ నాయకులు

## – పసుపు కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం వద్ద ఆదివారం వైసిపి పార్టీ మాజీ కన్వీనర్ పుట్టకామప్ప ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు పార్టీకి రాజీనామా చేసి తెదేపాలో చేరారు. తొలతగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, గుండుమల తిప్పేస్వామి కి వారు శాలువా కప్పి పూలమాలవేసి సన్మానించారు. అనంతరం నాయకులకు వారు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు కౌన్సిలర్లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ స్థలాన్ని కాపాడండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం చియ్యేడు గ్రామపంచాయతీలో ఆక్రమణకు గురైన పంచాయతీ స్థలాన్ని కాపాడాలని ఆ గ్రామ ఎస్సీ కాలనీవాసులు కోరుతున్నారు. ఆదివారం కాలనీవాసులు మాట్లాడుతూ పంచాయతీలో నాగరాజు అనే వ్యక్తి పంచాయతీ స్థలంస్ కబ్జా చేసి ఆ స్థలంలో ఆవులు, గేదెలకు ఆవాసంగా మార్చుకున్నారని, ఆస్థలం పక్కన ఆర్డిటి పాఠశాల మరో పక్క అంగన్వాడీ కేంద్రం ఉన్నాయని, పాఠశాల లోని చిన్న పిల్లలకు, అంగనవాడి కేంద్రం లోకి వచ్చే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు దోమల బెడద, గంజు వాసన రావడం వలన పాఠశాల కు వచ్చే వారి సంఖ్య తగ్గుతొందని తెలిపారు. అంగన్వాడి కేంద్రం లోకి వచ్చే వారికీ దోమల బెడద ఎక్కువ కావటం వలన రోగాల బారిన పడుతున్నారని ఈ విషయాన్ని నెలక్రితం పంచాయతీ సెక్రెటరీ కి విన్నవించిన పట్టించుకోలేదన్నారు. నాగరాజు అనే వ్యక్తి కి చియ్యేడు గ్రామ సర్పంచ్ గంగాధర్ రెడ్డి, ఉప సర్పంచ్ చెన్నయ్య వత్తాసు పలుకుతున్నారని, పంచాయతీ సెక్రెటరీ కూడా ఏం చేయలేని పరిస్థితిలో ఉన్నారని, మండల ఉన్నతాధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీవాసులు కోరుతున్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆమోదంతో చంద్రబాబుకు రుణపడి ఉంటాం

## దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రాష్ట్ర శాసనసభలో కూటమి ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం హర్షనీయమని, త్వరలోనే మాదిగల 30 ఏళ్ల పోరాటానికి నిరీక్షణ, చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ కళ నెరవేరానున్నదని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎల్లప్పుడూ అనుకూలమేనని నిరూపితమైందన్నారు. దీంతో మాదిగలకు విద్య, ఉద్యోగ రంగాలలో న్యాయం జరుగుతుం దని, వర్గీకరణ ఫొలాలు మాదిగల అందరికీ అందుతాయని ముత్యాలు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర నాయకత్వానికి ముత్యాల కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

## – హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి

మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని బంజారా సంత్ సేవాలాల్ మహారాజు జయంతి వేడుకలను బంజారా కులస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఉన్న గిరిజనుల వారి హక్కులు కాపాడుతూ, వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గిరిజనుల విద్యార్థులు ఉన్నత చదువుల కోసం గిరిజనుల గురుకుల పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ,



దాసిరెడ్డి ,కుమార్ స్వామి, ప్రధాన కార్యదర్శులు ఈరన్న, రంగే గౌడ్, క్లస్టర్ ఇంచార్జిలు నాగరాజు, భరత్, కే ఎన్ పల్లి సురేష్, బద్రీ, దేవరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్, గురుశుక్ 94 వ వర్ధంతి ఏఐఎస్ఎఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు దేశ సంపూర్ణ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించారని తెలిపారు. నేడు కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజకీయ స్వలాభం కోసం కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటూందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురుదేవ్ సింగ్ యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థులు యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని వారు



పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర, పట్టణ కార్యదర్శి గణేష్, సుహెల్ ,సాయికుమార్ ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నాసా పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఇటీవల ప్రకటించిన నాసా ఫలితాలలో ప్రథమ ద్వితీయ ప్రైజులతో విజయభేరి మోగించారని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఇన్ హెల్తీ స్పేస్ అనే ప్రాజెక్టులో భాగంగా తయారుచేసిన స్పేస్ హొటల్, స్పేస్ కాలనీ, ఆస్ట్రోనాయిడ్స్ మైనింగ్ విభాగాలలో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు జాతీయస్థాయిలో మొదటి మరియు రెండవ స్థానాలను కైవసం చేసుకున్నా యని తెలియజేశారు. ఆయా విభాగాలలో అనంతపురం పట్టణంలో గల అనంతపురం -3, అనంతపురం సీబీఎస్ఈ, అనంతపురం 7, అనంతపురం 12 బ్రాంచుల విద్యార్థులు జాతీయస్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారని, అనంతపురం 6, గుంతకల్లు రెండవ బ్రాంచ్, కొత్తచెరువు బ్రాంచ్, కదిరి బ్రాంచ్ లకు చెందిన విద్యార్థులు



జాతీయస్థాయిలో ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారని అన్నారు. ఈ నమూనాలను అకడమిక్ సెంట్రల్ ఆఫీస్ వారి సహకారంతో నాసాకు పంపడం జరిగిందని అన్నారు. నాసా టీం ఈ ప్రాజెక్టులను పరిశీలించి ప్రథమ మరియు ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నటువంటి బ్రాంచ్ విద్యార్థులను ప్రకటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ్, సమీనా ఖాన్, వెంకటేష్, కరిముల్లా,పర్వీన్ భాను, మురళి, శ్రీనివాసరెడ్డి , పురుషోత్తం, బాలకృష్ణ, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ,తిరుమలేష్, నాగభూషణం ,ఇర్షాద్ అహ్మద్, డీన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో హక్కుల కోసం ఉద్యమించాలి

## – ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : స్వాతంత్ర పోరాటయోధుడు భగత్ సింగ్ పోరాటస్ఫూర్తితో హక్కుల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ,ప్రభుత్వాలపై కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు.

ఏఐటీయూసీ అనంతపురం ఉమ్మడి జిల్లా కార్యాశాలలు (వర్క్ షాప్) మన్నీలా గ్రామం కృష్ణ గార్డెన్స్ లో రెండవ రోజు ఈ కార్యశాలలకు ప్రిన్సిపల్ గా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజేష్ గౌడ్ వహించారు.భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి చలసాని రామారావు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి, సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు,ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సైతాంతిక రాజకీయ శిక్షణ తరగతులు కార్మికులందరికి ఎంతొ దోహదపడతాయన్నారు. భవిష్యత్తులో భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందనేసి కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.

ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి మాట్లాడుతూ



రెండు రోజులపాటు శిక్షణ తరగతులు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు విజయవంతం అయ్యాయి. ఉమ్మడి అనంతపూర్ జిల్లా వ్యాప్తంగా కార్మికులందరూ రెండోలు పాటు తరగతులు లొ ఉండడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వి కృష్ణుడు, నగర అధ్యక్షులు జి.చిరంజీవి, జిల్లా ఆఫీస్ బేరర్స్ గోవిందు, సిరాజు, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,హమాలి యూనియన్ నాయకులు అక్బర్ వల్లి,నారాయణ, ఆటో డ్రైవర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు దుర్గాప్రసాద్ కృష్ణనాయక్, మెడికల్ యూనియన్ నాయకులు మనోహర్, నల్లమ్మ,వెంకటేష్,హమాలి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.